



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 121 | ది. 11-7-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 121 | Date : 11-7-2025 | Friday | Pages : 8 | Rs.1/- |


### విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యత

# విద్యాశాఖలో ఏడాదిలో తెచ్చిన మార్పులు భేష్

- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు
- 2 కోట్ల మందితో పేరెంట్ టీచర్ మీటింగ్ గొప్ప ముందడుగు
- పిల్లలందరినీ చదివించాలనే తల్లికి వందనం
- మా హయాంలో 12 డీఎస్సీలతో 1.66 లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ
- పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కాసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పిన సీఎం
- తల్లి పేరిట ఒక మొక్క నాటేలా విద్యార్థులకు మొక్కలు
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సీఎం, మంత్రి లోకేష్
- కొత్త చెరువు జడ్పీ హైస్కూలులో 4 గంటల పాటు విద్యార్థులు, తల్లిదండ్రులతో గడిపిన ముఖ్యమంత్రి









**సత్యసాయి జిల్లా, పుట్టపర్తి,జూలై 10 (వార్తాప్రభ) :** విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యతని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముందు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. కేంబ్రిడ్జి, స్టాన్ ఫర్డ్ లో చదువుకుని రాజకీయాల్లోకి వచ్చిన నారా లోకేష్ ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారని సీఎం అన్నారు. ఆధునిక దేవాలయాలైన పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత మన అందరిదీ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెండో సారి విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ ను అభినందిస్తున్నానని అన్నారు. గురు పౌర్ణమి రోజునే రాష్ట్రవ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మందితో ఈ సమావేశం నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందని.. ఇది గిన్నీస్ రికార్డుల్లోకి ఎక్కుతుందన్నారు. మంత్రి లోకేష్ విద్యార్థిగా ఉన్న సమయంలో తాను కూడా పాఠశాల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్ కు వెళ్లలేక పోయానని అన్నారు. తన సతీమణి భువనేశ్వరి ఏ సమావేశాన్ని విడవకుండా వెళ్లి లోకేష్ ను కేంబ్రిడ్జిలో చదివించేంత వరకూ శ్రద్ధ పెట్టారన్నారు. తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారి కెరీర్ ను తీర్చిదిద్దటంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక సామాజిక వికాసానికి పని చేసే ప్రభుత్వంగా గతంలో డ్వాక్రా సంఘాలనే బలమైన పొదుపు వ్యవస్థను రూపకల్పన చేసి వారి అభివృద్ధికి తోడ్పాడ్డామని అన్నారు. ఇప్పుడు ప్రతీ కుటుంబంలోని పిల్లలందరినీ చదివించాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ ఈ పథకాన్ని వర్తింప చేసి ఆ కుటుంబాల్లో వెలుగులు తీసుకువచ్చామని అన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత లోకేష్ దే..** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి భవిష్యత్తునూ తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను మంత్రి లోకేష్ ఏరికోరి తీసుకున్నారని సీఎం అన్నారు. స్టాన్ ఫర్డ్, కేంబ్రిడ్జి లాంటి విద్యా సంస్థల్లో చదువుకున్న ఆయన రాష్ట్రంలోని విద్యార్థులకూ మంచి నాణ్యమైన విద్యను అందిస్తారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు . దీనిపై సీఎం మాట్లాడుతూ "గతేడాది మొదటి విడత పేరెంట్ టీచర్ మీటింగ్ ను 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించాం. ఈసారి ప్రైవేటు స్కూళ్లలో సైతం మీటింగ్ ల జరిపేలా చూశామని సీఎం అన్నారు. నెల్లూరులోని ఓ ప్రభుత్వ పాఠశాలలో సీట్లు ఖాళీ లేవని నో వేకెన్సీ బోర్డు పెట్టారంటే విద్యా నాణ్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు అత్యుత్తమ నైపుణ్యం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు 2.28 కోట్ల మంది హాజరయ్యారు. గిన్నీస్ రికార్డు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. తల్లి పేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకున్నాం. మొక్కను సంరక్షిస్తూ పురోగతి నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టు కూడా ఇచ్చాం. విద్యార్థుల హాజరు, మార్కులు, ప్రవర్తన ఇలా అన్ని అంశాలను లీప్ యాప్ ద్వారా అందిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బెల్టు, బ్యాగ్ లు ఇచ్చాం. విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి రాజకీయ నేతల ఫోటోలు పెట్టలేదు. విద్యార్థి కిట్ల కోసం రూ. 980 కోట్లు వ్యయం చేశాం. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం." అని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసి వారిని ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు ఇస్తున్నామని.. ఈ విద్యార్థులకు నచ్చిన కళాశాలల్లో చదువుకునేలా ప్రణాళిక చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రాబోయే కాలంలో భవిష్యత్ అంతా నాలెడ్జి ఎకానమీదేనని దానిని అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

**డీఎస్సీలతో ఉపాధ్యాయుల నియామక ఘనత మాదే..** కూటమి అధికారంలోకి వస్తూనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆగస్టులోగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా శిక్షణ తీసుకుని పాఠశాలలకు వస్తారని సీఎం వివరించారు. గతంలోనూ 12 సార్లు డీఎస్సీలు వేసి 1.66 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత తమదేనని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు. గత ఐదేళ్లలో టోఫెల్, ఐబీ సిలబస్ పేరిట గందరగోళపరిచారని ఏ ఒక్కటీ అమలు చేయలేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను కూడా పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న సంస్కరణలతో పాటు వ్యవస్థను మెరుగు పర్చేందుకు తల్లితండ్రులు, ఉపాధ్యాయుల అందరి నుంచి సూచనలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ

### బాహుబలి బలంతో కాంగ్రెస్ క్యాడర్..

# సర్పంచ్ ఎన్నికలకు సై..!



**హైదరాబాద్,జూలై 10 (వార్తాప్రభ) :** తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల జోష్ కనిపిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయానికి ఆ పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో వైస్-ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకాలతో పార్టీలో కొత్త ఊపు సంతరించుకుంది. ఈ నియామకాలు కేవలం పదవుల భర్తీ కోసం మాత్రమే కాకుండా, పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడిన నాయకులకు గుర్తింపు ఇవ్వడం, సామాజిక న్యాయాన్ని పార్టీ పదవుల్లో అమలు చేసి చూపడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి జరిగినట్టు టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి.

**టీపీసీసీలో కొత్త ఆరంభం..** గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకున్న కాంగ్రెస్ తదుపరి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృషిసారించింది. అందులో భాగంగా ముందుగా టీపీసీసీ కొత్త కార్యవర్గ కూర్పును ప్రకటించింది. 27 మంది వైస్-ప్రెసిడెంట్లు, 69 మంది జనరల్ సెక్రటరీలతో జంబో కమిటీని ఏఐసీసీ ప్రకటించింది. ఈ నియామకాల్లో సామాజిక న్యాయం ఒక కీలక అంశంగా ఉంది. 70 శాతం మందిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి ఎంపిక చేసింది. పార్టీలో సీనియర్లతోపాటు యువకులకు కూడా అందలమెక్కించింది. మరోవైపు జూలై 7న ఉమ్మడి జిల్లాల వారీగా 10 మంది నేతలను ఇంచార్జ్‌లుగా నియమించారు. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని సమర్థవంతంగా నడిపించే బాధ్యతను పార్టీ వీరికి అప్పగించింది.

**సామాజిక న్యాయ సమరభేరి కీలక పరిణామం:** ఇక ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా పీఏసీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి, పదవుల భర్తీపై కీలక ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్‌ల నియామకం జరిగినట్టు తెలుస్తోంది. ఇక గ్రామ స్థాయి అధ్యక్షులతో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి కాంగ్రెస్‌లో కొత్త జోష్ నింపినట్టు తెలుస్తోంది. గతంలో ఎన్నడ లేని విధంగా గ్రామ స్థాయి అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి అని, పార్టీ క్షేత్ర స్థాయి నాయకత్వానికి అధినాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత తనదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపింది. జూలై 4న జరిగిన సామాజిక న్యాయ సమరభేరి తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులకు కీలక పరిణామంగా నేతలు అభివర్ణిస్తున్నారు.

**పాజిటివ్ మూడ్ లో కాంగ్రెస్ క్యాడర్..** ఇప్పటికే కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలతో దేశవ్యాప్త చర్చను లేవనెత్తడం ద్వారా కాంగ్రెస్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ అంశాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా పనిచేస్తాయని ఆశాభావంగా ఉంది. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలనే కృతనిశ్చయం కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ముఖ్యంగా సన్నబియ్యం పథకం గేమ్ ఛేంజర్‌గా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఖర్గే కూడా ఇదే అంశాన్ని లేవనెత్తాని గుర్తు చేస్తున్నారు. ఇక ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, సన్నబియ్యం, రూ.500కే గ్యాస్ వంటి హామీలకు గ్రామీణా ప్రాంతాల్లో ప్రజల ఆమోదం ఉండడం తమకు అనుకూలాంశం అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక జూలై 14న 2.89 లక్షల మందికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు తిరుగులేని విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ నేతలు ఆశాభావంగా ఉన్నట్టు కనిపిస్తోంది.


**IN THE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE, KRISHNA**
AT GUDIVADA
A.S. No. 13/2020

**Between:**
Gollapalli Veerabhadra Rao, S/o. Suryaprakasa Rao, Hindu, aged 45 years, R/o. D.No. 10/196k, Municipal Quarters, Gudivada.
----------Appellant
AND
1. Oba Ratna Kumar and four others
---------- Respondents

పై నెంబరు అప్పీలులోని 1 మరియు 4వ రెస్పాండెంట్లయిన 1. Oba Ratna Kumar, S/o. Mycale, Hindu, aged 64 years, Telephone Exchange, Tadepalligudem, West Godavavari District, 4. P. Narasimha Rao, S/o. Veera Swamy, Hindu, aged 58 years, Private works, R/o. D.No.14/14, Korukollu Road, Kaikaluru, Krishna District. శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన నోటీసులు 1 మరియు 4 రెస్పాండెంట్లకు సెర్వ్ కానందున సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు అప్పీలులోని 1 మరియు 4వ Respondents ది. 11-07-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు అప్పీలు పరోక్షముగా తీర్మానించబడును.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేది : 11-07-2025**

**ఇట్లు**
**శ్రీ జి.యల్.యన్.వి. అప్పాజి**
**బి.కామ్., బి.యల్.**
**వాది తరపు న్యాయవాది**
**గుడివాడ.**


# రాష్ట్రంలో ఎక్కడా అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

**అమరావతి,జూలై 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ గా వచ్చే వివిధ అంటువ్యాధుల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్,సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, వివిధ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వర్షాకాలంలో వాటర్ బోర్న్,వెక్టర్ బోర్న్ సంబంధిత వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభలకుండా ఎప్పటికప్పుడు డిఎంఅండ్ హెచ్ఓ,సుపరింటిండెంట్లతో సమావేశం జరిపి రోజు వారీ పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని తాగునీటి పైపులైన్లన్నీ లీకేజిలు లేకుండా సక్రమంగా ఉండేలా చూడాలని సిఎస్ విజయానంద్ చెప్పారు. స్వర్ణాంధ్ర పి-4 కార్యక్రమంపై సిఎస్ మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి రాష్ట్రంలోని 15 లక్షల బంగారు కుటుంబాలు(పేద కుటుంబాలను)మార్గదర్శులు దత్తత తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యం గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబాన్ని పేదరికం నుండి బయటికి తెచ్చేందుకు మార్గదర్శులు ద్వారా వారికి తగిన తోడ్పాటును అందించాల్సి ఉందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# పండుగ వాతావరణంలో ఉత్సాహపూరితంగా మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు

- దెందులూరు ఎలిమెంటరీ, జెడ్ పి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- ప్రతీ తరగతి గదికి వెళ్ళి విద్యార్థినులతో మమేకమై వారి విద్యాప్రగతిని తెలుసుకున్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి..





**ఏలూరు/దెందులూరు,జూలై 10 (వార్తాప్రభ) :** పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించడంలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో ప్రధానమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. దెందులూరు లోని ఎలిమెంటరీ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతీ తరగతి గదులను సందర్శించి ప్రతీ బెంచ్ దగ్గరకు వెళ్ళి ఎంతో ఆప్యాయతతో విద్యార్థినులతో కరచాలనం చేస్తూ, వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. దానితో పాటు వారి చదువు పట్ల వారి తల్లిదండ్రులతో కలిసి ఆరా తీశారు. కలెక్టర్ దత్తత తీసుకున్న పిల్లలతోపాటు మిగిలిన విద్యార్థినులకు అందచేసిన సమగ్ర విద్యాప్రగతి పత్రాల హెూలిస్టిక్ కార్డులను పరిశీలించి వారి విద్యాప్రగతి తీరును పరిశీలించారు. ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈఏడాది ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల్లో కూడా పిటిఎం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, కార్య సాధన, దూరదృష్టిని అలవాటు చేయడమే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా 2,368 ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలల్లో విజయవంతంగా పిటిఎం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సైన్సు సబ్జెక్టులో పిల్లలకు మరింత మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు చదువులో పోటీపడి మంచి ప్రగతి సాధించాలని అదే సమయంలో ఆటలపై కూడా అసక్తి చూపాలని సూచించారు. తల్లికి వందనం పథకం ద్వారా లబ్దిపొందిన తల్లులు, విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు నిర్వహించిన వైద్య పరీక్షలకు సంబంధించి హెల్త్ కార్డులపై ఆరా తీశారు. ఈ ఏడాది తల్లికి వందనం పేరిట ప్రతి పాఠశాలలో మొక్కలు నాటి ఆయా విద్యార్థులకు సంరక్షణ బాధ్యత అప్పగించడం జరిగిందని, అందులో భాగంగా వారికి గ్రీన్ పాస్ పోర్టులు అందిస్తున్నట్లు చెప్పారు.

**పిల్లలతో మమేకమైన కలెక్టర్..** పాఠశాలలో పిల్లలతో కలెక్టర్ మమేకమై వారు ప్రదర్శించిన ఆట పాటలను చూసి మురిసిపోయారు. వారిని ప్రోత్సహిస్తూ ఇదే స్ఫూర్తితో ముందు ముందు కూడా అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారి చదువును పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. విద్యావిధానం పై తల్లిదండ్రులు తగు సలహాలు, సూచనలు నిర్భయంగా తెలియచేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతీ ఒక్కరికి ఒక మధుర స్మృతిగా మిగలాలన్నారు. విద్యార్థినులతో సెల్ఫీలు తీసుకుని వారిలో ఆనందాన్ని నింపారు. అనంతరం గతం ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిని పలు విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంట విద్యాకమిటీ చైర్మన్లు వి. సుబ్బలక్ష్మి, ఇనుముల ఈశ్వర్, ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, డిఇవో ఎం. వెంకట లక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు పాకలపాటి శ్రీదేవి, పి. శారదాంబ,ఎంఇఓ ఎ.వి. ఎన్.వి. ప్రసాద్,డిప్యూటీ తహాశీల్దారు ఎ. శ్రీనివాసరావు, డిసిపివో సిహెచ్. సూర్య చక్రవేణి, సి డి పి వో విజయలక్ష్మి, పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులే దేశానికి బలం

- మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలి
- 53,746 ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.437 కోట్ల బ్యాంకు లింకేజ్ పంపిణీ
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



**పుట్టపర్తి,జూలై 10 (వార్తాప్రభ) :** రైతులే దేశానికి బలమని.. మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.గురువారం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పొలాల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ ట్.ఎస్.చేతన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ..రైతులే దేశానికి బలం అని నలుమూలలకూ ఆహారం అందించే బంధం లాంటి రైతు సమాజం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని గుర్తుచేశారు. ఇక్కడ జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. "ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ. ఇది దేశానికి ఆదర్శంగా మారుతుంది" అని మంత్రి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి, తక్కువ భూమిలోనూ అధిక లాభాన్ని సాధించవచ్చని, దీనివల్ల చిన్న రైతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల సాధికారతపై మాట్లాడుతూ, మన సోదరీమణులు ఇప్పుడు స్వయం సమర్థులవుతున్నారు. ఎవరి మీదా ఆధారపడకుండా, గౌరవంగా జీవించేందుకు ముందడుగు వేస్తున్నారు. పేదరికం నుంచి బయటపడుతూ, సమాజంలో తలెత్తి నిలవాలన్న సంకల్పంతో పని చేస్తున్నారు. ఇది ఎంతో అభినందనీయం అని తెలిపారు.

# ముంపు సమస్య నివారణకు చర్యలు

**గౌతమ్ నగర్ డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్**



**మల్కాజిగిరి :జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రాజా నగర్, రాజా శ్రీనివాస నగర్, వెంకటాద్రి నగర్, మిర్జాల్ గూడ తదితర ప్రాంతాలలో ముంపు సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రాజా శ్రీనివాస నగర్ లో కోటి మూడు లక్షల రూపాయలతో చేపట్టనున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్ద కాలంగా మిర్జాలగూడ, వెంకటాద్రి నగర్, రాజా నగర్, రాజా శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాలలో వర్షాకాలంలో తరచూ సంభవిస్తున్న ముంపు సమస్య నివారణకు బాక్స్ డ్రై న్ నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు. బాక్స్ డ్రై న్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు లౌక్య, దివ్య జ్యోతి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, మండలి చిన్న యాదవ్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, కాలనీ వాసులు స్థానిక బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు



**మల్కాజిగిరి జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఓల్డ్ నేరేడ్ మెట్ పరిధిలోని అంబేద్కర్ భవన్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ అభివృద్ధి కొరకు ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన అంశాలు నెరవేర్చాలని గురువారం వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు వినయ్, రామ చందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు వికలాంగులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో మల్కాజిగిరి ఎం ఎల్ ఏ ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి :జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గురు పౌర్ణమి సందర్భంగా మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి నియోజకవర్గం లోని వినాయక్ నగర్ డివిజన్ సమతా నగర్ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఓల్డ్ నేరేడ్మెట్ రామ్ మందిరం సమీపంలో గల సాయిబాబా దేవాలయంలో , విమల దేవి నగర్ సరస్వతి మధు శర్మ దంపతుల నివాసంలో , సాయి నగర్ అనుటెక్స్ సమీపంలో సాయిబాబా దేవాలయాలకు వెళ్లి సాయిబాబా భగవాన్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ బద్దం పరుశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న,మురుగేష్, వీరేశం యాదవ్, చింతల మల్లేష్, మండల రాధాకృష్ణ,చిన్న యాదవ్, భాగ్యానంద్, హేమంత్ పటేల్,సురేష్, ఉపేందర్, బాలకృష్ణ, ఫరీద్ , శేఖర్ గౌడ్, సర్వేశ్ యాదవ్, మల్లేష్ యాదవ్, శివ గౌడ్,వంశీ, రాజశేఖర్ రెడ్డి, సాయి గౌడ్, సుమన్ గౌడ్, కోటేష్ , జనార్ధన్ , నవీన్,అరుణ్ , వాసు, సందీప్, ఆయ ఆలయ కమిటీల సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన..**

## నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,

**కీసర, నాగారం, జూలై 10:(వార్తా ప్రభ)** గురు పౌర్ణమి సందర్భంగా నాగారం మున్సిపాలిటీకి చెందిన పలు కాలనీలలో సాయిబాబా ఆలయంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుమిత్ర సురేష్, దాసరి రామిరెడ్డి, రాంగోని శ్రీనివాస్ గౌడ్, బాసర రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.



# అనురాగ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**కాప్రా, జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాప్రా,యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ ప్రత్యేక పాఠశాలలో మానసిక దివ్యాంగుల సామర్థ్యాలు ను మరియు ప్రతిభను పెంపొందించడానికి అంకితమైన ప్రత్యేక పాఠశాల నందు నేడు గురు పౌర్ణమి వేడుకలను ఎంతో ఉత్సాహంతో, సంతోషముగా భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమమును ఉదయం 11.00 గంటలకు డా. రామ్, మరియు బిందు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతం తో ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా రంజిత్ నాయర్ (దుబాయ్) పాల్గొన్నారు. గౌరవనీయులైన గురువులను పూజించి విద్యార్థుల జీవితాలను మార్గనిర్దేశం చేసి బంగారు బాటలను లాభాపేక్ష లేకుండా సమాజమునకు అందించే వారికీ ఆనవాయితీగా జరుపుకొనే ఈ కార్యక్రమము బావి తరాలకు మరియు సమాజమునకు ఎంతో గొప్ప సందేశమును అందించుచున్నదనీ డా.రామ్ పేర్కొన్నారు.తదుపరి అందరు కలిసి సాయిబాబా పూజ మరియుప్రత్యేక భజన సెషన్ కార్యక్రమములో పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అందరు కలిసి ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యకలాపాలతో భాగంగా శ్రావ్యమైన భజనలుతో గంటసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో పిల్లలు గురు పౌర్ణమి ఇతివృత్తాన్ని ప్రతిబింబించే దుస్తుల ను ధరించి పాల్గొన్నారు. వారి సృజనాత్మకత మరియు ఉత్సాహం పూర్తిగా దీని ద్వారా ప్రదర్శించబడ్డాయి.ప్రసన్న టీచర్ ఆధ్వర్యము మరియు పర్యవేక్షణలో పిల్లలచే నేటి గురు పౌర్ణమి ఇతివృత్తాన్ని ప్రతిబింబించే ఒక ప్రత్యేక స్కిట్ ప్రదర్శించబడింది, దీనికి అందరి నుండి మంచి స్పందన లభించింది. మరియు వేదిక వద్ద విద్యార్థులచే పెయింట్ చేసిన అందమైన పోస్టర్లు, కార్డులు మొదలైన వాటి ద్వారా పిల్లల కళా నైపుణ్యాలను తెలియచేసే ప్రదర్శనను ఏర్పాటు చేసారు.ఈ సందర్భముగా, పిల్లలకు ప్రత్యేక స్వీట్లు పంపిణీ చేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. పాల్గొన్న వారందరికీ, ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సంరక్షకులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక శాఖాహార భోజనం వడ్డించారు. ఇటువంటి కార్యక్రమములవలన సమాజం లో














ఐక్యత భావం ఏర్పడి సమ సమాజమునుకు గురు శిష్యుల బంధం తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపిన గురువుల పట్ల ప్రశంసల మరియు కృతజ్ఞత భావంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు!!

- అంగరంగ వైభవంగా అభిషేక పూజలు
- సాయి నామస్మరణతో మారుమ్రోగిన ఆలయం
- విశిష్టంగా మహా అన్నదాన కార్యక్రమం
- షిరిడి సాయి ఆలయ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్





**పెద్దపల్లి/ రామగుండం: జులై 10 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు . భక్తులు బాబాను దర్శించుకోవడానికి, ప్రత్యేక పూజలు చేయడానికి ఆలయాలకు తరలివచ్చారు. గురు పూర్ణిమ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పాలాభిషేకం, పసుపు కుంకుమ అభిషేకం, పుష్పాభిషేకం, జలాభిషేకం, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ..... గత 20 సంవత్సరాలుగా గురుపూర్ణిమ పండుగ రోజున సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. భక్తులు సాయిబాబాను దర్శించుకుని, ఆయన ఆశీస్సులు పొందుతారు అని అన్నారు. చాలా భక్తి శ్రద్ధలతో భక్తులు ఈ పండుగను జరుపుకుంటారు అని పూజా కార్యక్రమాలను అనంతరం విశిష్టంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సాంబయ్య, స్వామి, కోటి, నాగులు, సంతోష్ కుమార్, పవన్ సింగ్, శివ, వీరాచారి, శ్రీలత, శ్రీదేవి, ఉమాలక్ష్మి, శోభారాణి అధిక సంఖ్యలో భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా యోగా గురువు శంకరాచారి, నరేందర్ యాదవులకు సన్మానం

**జెఎంసి బిజెపి ఈస్ట్ అధ్యక్షుడు జోగారావు,**



**జవహర్ నగర్, జులై 10: (వార్తాప్రభ)**మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్యుల పరంపర ఆరంభమైందని యోగ శాస్త్రం ప్రకారం సమస్త జీవుల హృదయాలలో ఉన్న తొలి దైవమే గురువు అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఈస్ట్ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు తెలిపారు. ఆషాడ గురు పౌర్ణమి సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో యోగా గురు శంకరాచారికి, తైక్వాండో గురు నరేందర్ యాదవులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ గురుభక్తి దైవభక్తి చాలా గొప్పదని గురువులను గౌరవించడం మన బాధ్యత అని అవి మన అదృష్టంగానే భావించాలని జ్ఞానానికి పరిపూర్ణతకు గురువే తొలిబీజమని గురువు అనే తత్వం లేక సిద్ధాంతం గురువు రూపం ద్వారా పనిచేస్తుందని పూర్వకాలంలో శిష్యులకు గురువు బాధ్యతలను అప్పగించేవాడని ఇక్కడ గురువు చెప్పిన పనిని ప్రశ్నించకుండా శిష్యుడు చేయాలని అన్నారు. కానీ నేటితరం శిష్యులలో స్వతంత్రం ఎక్కువగా అయిందని వేదకాలంలో గురువులను శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకునే వారిని విద్యాభ్యాసం పూర్తయినంతవరకు శిష్యుడు గురువు సంరక్షణలోనే ఉండేవాడని తెలిపారు. గురువులను గౌరవించి ఆరాధించే వారే నిజమైన శిష్యులు అని వారే విద్యలో రాణించగలని తెలిపారు. లోకానికి అంతటికి జ్ఞానాన్ని అందించే గురువు వ్యాసుడు కాబట్టి ఆయన జన్మదిన మైన ఆషాడశుద్ధ పూర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవాలని అది మన భారతీయుల సంప్రదాయమని మామూలు రోజులలో కన్నా గురు పౌర్ణమి నాడే గురువు నుంచి వెలబడే ఆశీర్వచనాలు వెయ్యిరెట్లు ఎక్కువగా లభిస్తాయి అని తెలిపారు. అనంతరం యోగా గురువు శంకరాచార్యులు, తైక్వాండో గురు నరేందర్ యాదవులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు గిరి కత్తుల వెంకన్న, డాక్టర్ యాదగిరి, అనిల్ గుప్తా, శ్రీను, అశోక్ ,శ్రీధర్, సంపత్, మహేందర్ ,రాజు, బాలునాయక్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం






**కుత్బుల్లాపూర్ జూలై 10 (వార్తాప్రభ) :** గురు పౌర్ణమి సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం శాఖ వారు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఈ సి హెచ్ చారి, కార్యదర్శి కోల రవీందర్ ముదిరాజ్, కలిసి జిల్లా పరిషత్ షాపూర్ నగర్ హెడ్మాస్టర్ తిరుపతి రెడ్డి, జిల్లా పరిషత్ నెహ్రూ నగర్ హెడ్మాస్టర్ , ఎం ఈ ఓ జెమినీ, అధ్యక్షులు సిహెచ్ చారి ని ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యదర్శి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువుల ను గౌరవించాలని, క్రమశిక్షణతో చదువుపై ఏక గ్రత సంస్కారం నేర్చుకోవాలని వివేకానందుని సూక్తులు ఆయన జాతికి అందించినటువంటి చరిత్రను ప్రతి విద్యార్థి చదవాలని తెలిపారు. అధ్యక్షులు సిహెచ్ చారి మాట్లాడుతూ గురువులకు తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు చదువుకోవాలని, పాఠశాలలో ఉండే ఆరు ఏడు గంటలు మాత్రమేనని మిగతా 17 గంటలు ఇంటి దగ్గరే ఉంటారు కావున తల్లితండ్రులకు ఆసరాగా ఉంటూ ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలను శ్రద్ధగా విని ఈ పాఠశాలకు ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని విద్యార్థులకి గీత బోధన చేశారు. ఎం ఈ ఓ మాట్లాడుతూ... ప్రభుత్వం పేద విద్యార్థుల కై కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని డ్రస్సులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు అందిస్తుందని దీనిని ఉపయోగించుకొని ఇక్కడ బీఎస్సీ, బీఈడీ మంచి ఉపాధ్యాయులతో విద్యా అందిస్తున్నామని శ్రద్ధగా విని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని చక్కగా చదువుకుంటే ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థులకు 90 శాతం ప్రభుత్వ ఉద్యోగాలు తమకే వస్తాయని ఆమె విద్యార్థులకు చెప్పడం జరిగింది. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... తమ యొక్క పాఠశాలలు టెన్త్ లో 92 శాతం సూచించినట్లు సాధించామని తమకు సరైన గదులు ఉన్నాయని, మంచి ఆటస్థలం ఉందని ఇక్కడ చదువుతున్నటువంటి విద్యార్థులు ఉపాధ్యాయులను ఉపయోగించుకొని పై చదువులు వెళ్లాలని కావున తమ యొక్క విద్యార్థులకు పాఠాలను సక్రమంగా చెబుతున్నామని, తమ యొక్క పాఠశాలకు విద్యార్థులు సక్రమంగా రావడం సంతోషకర విషయం అని తెలియజేయడం జరిగింది. మన ఈ యొక్క పాఠశాలకు ఎవరైనా దాతలు ఉన్నట్లయితే సహకరించి తమ యొక్క పాఠశాలను అభివృద్ధికై తోడ్పడాలని తాము తమ శాయా శక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలియజేశారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## కేంద్రమంత్రి బండి జన్మదినం సందర్భంగా రక్తదానం!!






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 10 (వార్తాప్రభ ప్రతినిధి)**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా రామగుండం బిజెపి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తమ లీడర్ బండి జన్మదినంన సేవా కార్యక్రమాలలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ....... రక్తదానం ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది అని, తమ లీడర్ బండి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషాన్ని కలిగిస్తున్నది అని అన్నారు. హంగు, ఆర్భాటాలు లేకుండా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన భూమయ్య, సతీష్, అపర్ణ, రమేష్, కుమారస్వామి, అంజి, రాజ్ కుమార్, సంజీవ్, చిరంజీవి, అభిషేక్, పద్మ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి కలను నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్**

**ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్**



**జవహర్ నగర్, జూలై 10:(వార్తాప్రభ)**పేదల ఇంటికలను నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాలైన దివ్యభారతి ఇంటి నిర్మాణానికి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ తో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల ఇంటి కలలు నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృఢ నిశ్చయముతో ఉన్నాడని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, రాజు, ఎఈ నారాయణ, బుజ్జి, వార్డ్ ఆఫీసర్ వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కశిరెడ్డి.



**ఎల్బీనగర్/వార్తాప్రభ(జులై 10)::**మాడ్గుల మండలంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటన చేశారు. రావిచేడ్ గ్రామ పంచాయతీ మద్దెలకుంట తాండలో మరణించిన వ్యక్తికి, న్యామతాపూర్‌లో మృతిచెందిన రామచంద్రికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాట నర్సింహ్మా, బిచ్యా నాయక్, భిక్యా నాయక్, శ్రీనివాస్, విఠలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## ఏం సాధించినట్టు.. జగన్ పర్యటనపై జనం టాక్...!

వైసీపీ అధినేత జగన్.. తాజాగా చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో పర్యటించారు. యధావిధిగా పోలీసుల ఆంక్షలు పక్కదారి పట్టాయి. భారీ ఎత్తున తరలి వచ్చిన కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన రైతుల ను పరామర్శించారు. వారి సమస్యలు విన్నారు. అయితే.. వారికి ప్రత్యక్షంగా ఏమీ చేయలేనని చెప్పారు. అంతేకాదు.. ప్రభుత్వంపై తాను ఒత్తిడి తీసుకువస్తేనే.. ఈ మాత్రం అయినా.. జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై రైతుల్లోనూ అసహనం ఏర్పడింది.గతంలో వైసీపీ హయాంలో కూడా ఇదే సమస్య వెంటాడిందని.. అప్పుడు జగన్ ఏమీ చేయలేకపోయారని మెజారిటీ రైతులు వ్యాఖ్యానించారు. నిజానికి అప్పట్లోనూ మామిడితోపాటు.. చిత్తూరు జిల్లాలో టమోటా రైతులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై టమోటాలను పారబోసి నిరసన తెలిపారు. అయినప్పటికీ.. జగన్ బయటకు రాలేదు. ఇక, మామిడి రైతులు.. కరోనా సహా.. తర్వాత రెండేషళ్ల పాటు పంటల జోలికి కూడా పోలేదు. అప్పట్లో ఈ రైతులను గాలికి వదిలేశారన్న వాదన వినిపించింది.కానీ.. జగన్ మాత్రం మౌనంగానే ఉండిపోయారు. ఇక, ఇప్పుడు తగుదునమ్మ అంటూ.. రైతులను పరామర్శించేందుకు వెళ్లినా.. ఇది రాజకీయ పర్యటననే తలపించిందన్న వాదన బలంగా వినిపించింది. అధికార పార్టీ విమర్శలు గుప్పించినట్టుగానే.. వైసీపీ నాయకులు.. హద్దులు మీరడం, దీనిని రైతు యాత్రగా కంటే కూడా.. రాజకీయ యాత్రగా మార్చడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. అంతేకాదు.. రైతులకు ఏమీ చేయలేనని చెప్పేందుకు జగన్ అక్కడకు వెళ్లడంఎందుకన్న వాదనా వినిపించింది.ప్రభుత్వాన్ని తిట్టేందుకు ఈ పర్యటన పెట్టుకున్నారన్న విమర్శలు కూడా వినిపించాయి. ఇక, సర్కారు ఏమన్నా.. జగన్ పర్యటనలతో ఉలిక్కిపడిందా..? అంటే.. అదేమీ లేదు. ముందుగానే కేంద్రంతో చర్చిం చి.. మామిడి రైతులను ఆదుకునేలా నిధులు ఇవ్వాలని కోరింది. మంత్రి అచ్చెన్నాయుడు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి.. వచ్చారు. రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతోనే ఈ పర్యటన పెట్టుకున్నారు. కానీ, జగన్ తన పర్యటనతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని చెప్పడంపై నెటిజన్లు సైతం ఎద్దేవా చేస్తున్నారు.

## పాడి రైతులకు పశుగ్రాస సాగుపై అవగాహన



**చేజర్ల జూలై 10 (వార్తాప్రభ)** పశుగ్రాస వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల కలువాయి డా.గురుజయంతి హాజరైనారు.ఈ కార్యక్రమంలో పాడిరైతులకు పశుగ్రాసాల సాగు యొక్క ప్రాముఖ్యత సాగు మెలకువల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల పశువైద్యాధికారి డా.పి.రాజేష్ సహాయకులు రియాజ్ సల్మాన్ నెర్నూరు గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేట మండలంలో మెగా పిటిఎం సమావేశం



**అనుమసముద్రంపేట జూలై 10 (వార్తాప్రభ)** మండలంలోని 54 పాఠశాలల్లో గురువారం మెగా పిటిఎం 2.0 సమావేశాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు చాలా చక్కగా నిర్వహించారు. పాఠశాలల్లో పండగ వాతావరణాన్ని ఏర్పాటు చేశారు తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు అన్ని పాఠశాలలో కూడా తల్లిదండ్రులకు సన్న బియ్యంతో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడం జరిగినది.ఏఎస్ పేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనుముసముద్రం మెయిన్ పాఠశాలలకు పూర్వ విద్యార్థి గ్రామ నాయకులైన టువంటి పులిమి సుధాకర్ రెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులకు స్వీట్స్ అందజేయడం జరిగినది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిరమణ యందు పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు కంచర్ల శ్రీధర్ నాయుడు కొంత సొంత నిధులు వెచ్చించి ఘనంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడానికి దోహదపడినారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు పలు పాఠశాల పరిశీలించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం లో కార్యక్రమం పూర్తిచేయడం జరిగిందని ప్రధమ ఎంఈఓ జ్యోతి ఎంఈఓ2 డి సాయి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి దోహదపడి నటువంటి తల్లిదండ్రులకు ఉపాధ్యాయు లకు మండల విద్యాశాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కడు పేదరికం నుండి వచ్చినా చదువుల్లోఅత్యుత్తమ ఫలితాలు సాధించడం గొప్ప విషయం

● సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాసరావు ● శ్రీవిద్యాంజలి లో ఘనంగా మెగాపేరెంట్స్ టీచర్స్ సమావేశం ● స్కూలుకు విద్యార్థులకు ఉచితం గా యూనిఫారం అందజేత





**విజయవాడ పశ్చిమ జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పీటీమ్ 2.0కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక వించిపేట లో గల శ్రీవిద్యాంజలి హై స్కూల్లో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ కడు పేదరికం లో వున్నా చదువుల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గొప్ప విషయమని అన్నారు. అలాగే స్కూలు చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితం గా యూనిఫారం అందించడం హర్షణీయమని ఆకుల శ్రీనివాసరావు అన్నారు.ఈ సందర్భంగా టీ నందిని అనే విద్యార్థిని పదోతరగతి లో అత్యుత్తమ మార్కులు జరిపినట్లుగా ఆ విద్యార్థిని ని డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు సభాముఖంగా పరిచయం చేసారు. అమెకు పలు రకాల స్వచ్ఛంద సంస్థలు ద్వారా సుమారు 1 లక్ష రూపాయలు అందాయన్నారు.ఇలా తమ స్కూల్లో చదువుతూ రూ లక్ష సంపాదించిన విజేత టి నందిని కి ఆమె తల్లిదండ్రులను పుప్పాల శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు ముఖ్యఅతిథి ఆకుల శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఆత్మీయఅతిథి గా ప్రముఖ వ్యాపారవేత్త వడ్డి సురేష్ కుమార్ విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ అందజేశారు.అదేవిధగా పదోక్లాస్ లో అత్యధిక మార్కులు సాధించిన టి.నందిని కి వడ్డి సురేష్ కుమార్ పదివేల రూపాయలు స్కాలర్ షిప్ అందజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల పేరెంట్స్ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారని పుప్పాల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.ఇదిలావుండగా స్కూల్స్ పలువురు విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ల వేషధారణ లో ఆహూతులకు వైద్య పరీక్షలు నిర్వహించి అందరి దీవెనలు అందుకున్నారు.కార్యక్రమం లో అల్లం పూర్ణ ,ప్రసాద్ , ప్రధానోపాధ్యాయురాలు కే జ్యోత్స్న, బూరాడ నాగమణి,సుధీర్, నరసింహ,ప్రసన్న, షాలిని, ఖమర్ జహాన్, జబీనా, ఫర?నా, సువర్ణ, ముంతాజ్, జబినాబేగం, లక్ష్మి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా ఎస్ ఎన్ ఎం సి బాలికోన్నత పాఠశాల మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

***హైస్కూల్ హెడ్ మిస్ట్రెస్ డి. రత్నకుమారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు ఆటలు పోటీలు, బహుమతులు***



**విజయవాడ పశ్చిమ, జూలై 10: (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక వించిపేటలోని ఎస్ ఎన్ ఎం సి బాలికోన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రులు టీచర్స్ సమావేశం 2.0 గురువారం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశంనకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి. రత్నకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు నిర్వహించిన ఈ మెగా పీటీఎం 2.0 అత్యంత ఉత్సాహభరితంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. తమ స్కూల్లో ఉర్దూ మరియు ఇంగ్లీష్ మీడియం లో బోధన నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించడం జరుగుతుందని చెప్పారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పే లక్ష్యంతో సాగిన ఈ సమావేశంలో దాతలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి కి ప్రభుత్వం పాఠశాలలో నిర్వహించుచున్న పథకా లైన తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర, మానసిక ఆరోగ్యం పైన అవగాహన, కెరీర్ గైడెన్స్ మొదలైనవి ఈ సమావేశంలో చర్చించడం విశేషం. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ అఫ్రిన్ , కాకతీయ విద్యాసంస్థల అధిపతి నాగేశ్వరరావు , కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ డా. బి. రమేష్ , మతపెద్దలు అబ్దుల్ ఖదీర్ , స్కూల్ ఉపాధ్యాయ బృందం, సీనియర్ టీచర్స్ మస్రత్ సుల్తానా, నస్రిన్ జహాన్, ప్రశాంతి కుమారి, వెంకట సుబ్బారావు , విజయలక్ష్మి , శ్రీనివాసరావు ,షేక్ కరిముల్లా, నాగలక్ష్మి కుమారి,ఇష్టార్ బేగం,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోనే పేరెంట్స్ కు భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలు- విద్యార్థుల బంగారు బాటలు

***నూతక్కి వారి కండ్రికలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం***





**చేజర్ల జూలై 10 (వార్తాప్రభ)** మండలంలోని నూతక్కి వారి కండ్రిక గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రజా పరిషత్ ఆదర్శ పాఠశాల నందు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు మెగా పిటిఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థుల తల్లిదండ్రులకు సాదర ఆహ్వానం పలికి వారందరికీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫోటో బూత్ లో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను కలిపి సెల్ఫీ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది.హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ లపై చర్చ మెగా పి టీఎం పై రూపొందించిన వీడియోలను ఐఎఫ్పి ల ద్వారా వీక్షించడం తల్లికి వందనం కార్యక్రమమం ద్వారా విద్యార్థులు వారి తల్లులకు పాద సేవ చేయడం నిర్వహించిన తదుపరి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధిపై వివిధ విషయాలు చర్చించిన మీదట జాతర తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేయడమైనది.సమావేశంలో పాల్గొన్న అందరికీ మధ్యాహ్న భోజనం అందించడమైనది. రిటైర్డ్ టీచర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులను సైతం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు.పాఠశాలకు పదివేల రూపాయలను విరాళంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి ఉపాధ్యాయులు నాగినేని రమణయ్య చిట్టిబాబు పెంచలయ్య మస్తాన్ భాష ఉపాధ్యాయిని లు ఎస్ఎంసి కమిటీ సభ్యులు మెడికల్ స్టాఫ్ విద్యార్థుల తల్లిదండ్రులు దాతలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ గంగానమ్మ దుర్గా మారెమ్మ విశ్వేశ్వర దేవస్థానం లో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

● భక్తి శ్రద్ధలతో లక్ష కుంకుమార్చనతో పాల్గొన్న పుణ్యస్త్రీలు ● అమ్మవారి కి మహా కుంభ నైవేద్యం సమర్పణ ● వేలాదిమంది కి అన్న ప్రసాదం వితరణ



**విజయవాడ పశ్చిమ జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గురు పౌర్ణమి సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ కుండల మార్కెట్ ప్రాంగణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ గంగానమ్మ దుర్గా మారెమ్మ విశ్వేశ్వర దేవస్థానంలో శ్రీ దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా ఆధ్వర్యంలో గురువారం ఉదయం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా అమ్మవారి మహిళా భక్తులు తమ తమ ఇళ్ళనుండి ఊరేగింపు



తో అమ్మవారి కి సారె తెచ్చి సమర్పించారు. ఇంట్లో నిష్ఠగా వండిన అంబలి బోనాలు తెచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకొన్నారు. మధ్యాహ్నం అమ్మవారి కి మహా కుంభ నైవేద్యం సమర్పించారు.



**ఇంద్రకేలాద్రి గిరి ప్రదక్షిణ ప్రచార రథానికి ఘన స్వాగతం పలికిన తమ్మిన రవీనా**గురు పౌర్ణమి సందర్భంగా ఇంద్రకేలాద్రి చుట్టూ ఆనవాయితీగా గిరి ప్రదక్షిణలు చేస్తున్న హిందూ ధర్మం ప్రచార రథానికి పురవీధుల్లో భక్తులు బ్రహ్మరథం పట్టారు. రథం కుండల మార్కెట్ ప్రాంతానికి రాగా దేవీ ఉపాసకురాలు తమ్మినరవీనా తమ భక్తి బృందాలతో మంగళ వాయిద్యాల మధ్య బిందెతో పసుపు నీరు రథం ముందు వార పోశారు.అరటిపండ్లు, పసుపు కుంకుమ, సమర్పించి హారతి ఇచ్చి స్వాగతం పలికారు.

# లుంబినిలో మెగా పేరెంట్స్ డే సమావేశం





**చేజర్ల జూలై 10 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంను గురువారం చేజర్ల లుంబిని విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లుంబిని విద్యాలయం కరెస్పాండెంట్ బి.రాము అధ్యక్షత వహించారు.ఆయన మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో మెలగాలని తల్లితండ్రులు విద్యార్థులకు సెల్ ఫోన్స్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని " గ్రీన్ పాస్పోర్ట్ " విషయంపై ప్రస్తావించారు. విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలకు పాలాభిషేకం చేశారు.విద్యార్థుల భవిష్యత్తే మా భాధ్యత అని తెలియ జేశారు.పాఠశాల యాజమాన్యం రమేష్ విద్యార్థుల భవిష్యత్ మరియు వారి ప్రవర్తన పై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని చూసించారు. తల్లిదండ్రులకు మొక్కలు అందజేసారు.ఈ కార్యక్రమంలో లుంబిని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామీ ఆశీర్వదించారు.

## శ్రీ కనకదుర్గమ్మ కి సారె సమర్పించిన భవానిపురం రైతు బజార్ వర్తకులు



**విజయవాడ పశ్చిమ జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం రైతు బజార్ వర్తకులు గురువారం గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ వారికి ఆషాఢ మాసం సారె సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ బాలాజీ పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. మహిళలు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా ద్రవ్యాలు పళ్లాల్లో పెట్టుకుని కాలి నడకన భవానిపురం రైతు బజార్ నుండి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు మీదుగా ఇంద్రకేలాద్రి పైకి వెళ్లారు. దారెంట అమ్మవారి నామస్మరణ చేసుకొంటూ వీరి సారె ఉరేగింపు సాగింది. కొండపై అమ్మవారికి మొక్కులు చెల్లింశారు.ఈ కార్యక్రమంలో రైతు బజార్ వర్తకులుకేసన రమేష్ గౌడ్, గుండపు అయ్యప్ప,బోరి గోల్ల వెంకటరావు,లంకపల్లి కన్నారావు,సంకాబత్తుల శ్రీను,కృష్ణారెడ్డి, బ్రహ్మరెడ్డినరసారెడ్డి, సురేష్,శీలం శ్రీనివాసరెడ్డిగుండపు మణి,అరుణ, శారద, గీత స్వర్ణ, కుమారి, మాధవి,ఆదిలక్ష్మి, వరలక్ష్మి,కోవిచ్చారు, ధనలక్ష్మి శ్రీదేవి మంగతా యారు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి పై సాంస్కృతిక శోభ





**విజయవాడ పశ్చిమ జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాకంభరీ ఉత్సవాలను పురస్కరించుకొని సనాతన ధర్మ ప్రచారం సాంస్కృతిక కార్యక్రమాలతో ఇంద్రకీలాద్రి ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. అమ్మలగన్నయమ్మ ప్రకృతి స్వరూపంగా దర్శనమిస్తుండగా భజన సంకీర్తనలు, కోలాట నృత్యాలు, కూచిపూడి కళారూపాలు భక్తులను పరవశింపజేశాయి.రాజమండ్రికి చెందిన కోలాట నృత్య బృందాలు, చల్లపల్లికి చెందిన భజన సంకీర్తనలు,విజయవాడ నగరానికి చెందిన కూచిపూడి నృత్యకళాకారులు దుర్గమ్మ ముంగిట కళా ప్రదర్శన చేశారు.మన సంస్కృతి, కళలను గురించి భావి తరాలుకు ప్రకటించే కళాబృందాలకు శ్రీ అమ్మవారి దర్శనం, కదంభం ప్రసాదం ఏర్పాటు చేసి సముచితరీతిలో గౌరవించారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రభుత్వ లక్ష్యం

**- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు సద్వినియోగం చేసుకోండి.. ఉజ్వల కెరీర్ దిశగా అడుగేయండి**

**- కొండపల్లిలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఇబ్రహీంపట్నం, జూలై 10(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రభుత్వ తపనంతా చిన్నారుల బంగారు భవిత కోసమేనని.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 2.0)లో కలెక్టర్ లక్ష్మీశ.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి,విద్యా శాఖమంత్రి చిన్నారులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమాలను ఆవిష్కరిస్తున్నారని.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పీటీఎం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 1,453 పాఠశాలల్లో దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా మెగా పీటీఎంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కూడా పీటీఎం నిర్వహిస్తున్నటుల తెలిపారు.







పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తోందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం.. ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని.. డాక్టర్, ఇంజనీర్, సైంటిస్ట్, ఐఏఎస్, ఐపీఎస్.. ఇలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని నిజాయితీతో కష్టపడాలని సూచించారు. కేవలం ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు ఇప్పుడు ప్రభుత్వ బడుల్లోనూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

**హరిత శోభకు గ్రీన్ పాస్‌పోర్టు:**పర్యావరణ పరిరక్షణకు హరిత విస్తీర్ణం పెంపు ఎంతో ముఖ్యమైనదని.. చిన్నప్పటి నుంచే పర్యావరణం పట్ల చిన్నారులకు అవగాహన కల్పించేందుకు, సామాజిక బాధ్యతను గుర్తు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ పాస్‌పోర్టు అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. తాను నాటిన మొక్క ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా విద్యార్థి పాయింట్లు దక్కించుకునే వినూత్న కార్యక్రమమే గ్రీన్ పాస్‌పోర్టు అని వివరించారు. పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన షైనింగ్ స్టార్స్ డి.జ్యోత్స్న, భార్గవి తమ అభిప్రాయాలు పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో డీఈవో యువీ సుబ్బారావు, కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ షేక్ బాజీబీ, పాఠశాల హెచ్‌ఎం బి.హేమలత, ఈగెల్ సెల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారావస్యంతో గురు పౌర్ణమి

**సాయిబాబా మందిరాల వద్ద అన్నదానం**



**ఇబ్రహీంపట్నం, జులై 10(వార్తా ప్రభ ప్రతినిధి):**గురు పూర్ణిమ సందర్భంగా కొండపల్లి, ఇబ్రహీంపట్నం శ్రీ షిర్డీ సాయి మందిరాలలో భక్తులు భక్తిపార్వశంతో జరుపుకున్నారు. ఉదయం హారతి తో ప్రాంభమై ఆ తరువాత అభిషేకాలు మరియు పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే సాయిబాబాను దర్శించుకునేందుకు భక్తులు క్యూకట్టారు గురుపౌర్ణమి సందర్భంగా దక్షిణామూర్తి, దత్తాత్రేయ స్వామి, శ్రీ సాయిబాబా వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు జరుపుతారు. గురువారం న గురుపౌర్ణమి రావటం అనేది విశిష్టమైన రోజు గా భక్తుల నమ్మకం. కొండపల్లి బిజెపి కాలనీ వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా గుడి వద్ద వేలదిగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో మెలగాలి



**ఇబ్రహీంపట్నం, జులై 10 (వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం బొగ్గుసంభాళింపు విభాగములో అగ్నిమాపకదళ విన్యాసాలను చీఫ్ ఇంజనీర్, ఓ యమ్ పి. శివ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భముగా ప్రసంగిస్తూ కోల్ ప్లాంట్ నందు పనిచేసేటప్పుడు అప్రమత్తంగా వుండాలని, ప్రాథమిక దశలోనే అగ్నిని ఆర్పి వేయడం ప్రధాన కర్తవ్యం ప్రమాదము పసిగట్టగానే ఫైర్ ఆలారము మ్రోగించాలని సూచించారు. అగ్ని ప్రమాదసాధనాలతో మంటలను ఆర్పుటకు ప్రయత్నం చేయాలని, గ్యాస్‌సిలెండర్లు ఎక్కడ లీకు లేకుండా జాగ్రత్త పడాలని, కార్మికులను సురక్షిత ప్రదేశాలకు చేర్చేబాధ్యత మరికొందరికి అప్పగించాలి. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధముగా జాగ్రత్తలు తీసుకోవాలో ఫైర్ మాక్ డ్రిల్ ద్వారా తెలియజేశారు. భద్రతా అధికారి యమ్. నాగబాబు ఎ,బి,సి,డి టైపు మంటలకు ఆర్పేపద్ధతుల గురించి అగ్నిమాపక సాధనములను వాడటం గురించి ప్రదర్శినా పద్ధతి ద్వారా తెలియజేసినారు. ఈ కార్యక్రమములో పర్యవేక్షక ఇంజినీర్ బొగ్గు సంబాళింపు విభాగము ప్రభాకర్, కర్మాగారాల మేనేజర్ శేషాద్రి శేఖర్, డి.ఎఫ్.ఓ బి.యల్.పి.శాస్త్రి, డాక్టర్ రఘు, బి. డేవిస్ అరోరా, మేనేజర్ హెచ్.పి.సి.యల్, యల్.పి.జి, ఆశిష్ కుమార్ మీనా, సేఫ్టీ మేనేజర్, ఐ.ఓ.సి.యల్, యల్.పి.జి, సూరజ్, సేఫ్టీ ఆఫీసర్, బి.పి.సి.యల్, యల్.వి. సతీష్ కుమార్, సేఫ్టీ మేనేజర్, గెయిల్, యమ్. శివప్రసాద్, సేఫ్టీ మేనేజర్, లాన్ కో యమ్. ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్మరి కుంట్ల లో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటినేషన్ డే



**దంతాలపల్లి జులై 10 (వార్తా ప్రభ)** మేఘ ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డే ని పునస్కరించుకొని కుమ్మరి కుంట్ల గ్రామంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కుమ్మరి కుంట్ల గ్రామ రైతు తండా ప్రసాద్ కి చెందిన నాలుగు ఎకరాలలో ఆయిల్ పంప్ ప్లాంటేషన్ నిర్వహించడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా తహసిల్దార్ వ్యవసాయ విస్తరణ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుతో మంచి దిగుబడిని సాధించి, ఆర్థికంగా ఎదగడానికి ఎదగడానికి అవకాశం ఉంటదని తెలిపారు. ప్రతి రైతు కూడా నూతన వ్యవసాయ విధానాలు అవలంబిస్తూ, ముందుకు సాగాలన్నారు. వ్యవసాయ వెలుకోలు తెలుసుకోవడానికి అందుబాటులోనే వ్యవసాయ అధికారులు ఉంటున్నారని కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటలు దిగుబడిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల ఏ ఈ ఓ దీక్షిత్ ఆయిల్ ఫుడ్ ఫీల్డ్ అసిస్టెంట్, కుమ్మరికుంట్ల గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విజయవాడ లో దుర్వాసన రాని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం**





**విజయవాడ పశ్చిమ జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లలలో దుర్వాసన రాకుండా మున్సిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా రామలింగేశ్వర నగర్ పర్యటించి సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లో దుర్వాసన రాకుండా ఏర్పాటు చేయనున్న ఓడర్ కంట్రోల్ యూనిట్ లను పరిశీలించారు. ప్రస్తుతం సిహెచ్ ట్రీట్మెంట్ ప్లాంట్లో దుర్వాసన ఎంత శాతం వస్తుంది ఓడర్ కంట్రోల్ యూనిట్ ఏర్పాటు చేసిన తర్వాత దుర్వాసన ఎంత శాతం తగ్గుతుంది వాటి విషయాలపై అధికారులు నివేదికని ఇవ్వాలని వాటిని ఏర్పాటు చేసిన తర్వాత తామే స్వయంగా వచ్చి పరీక్షిస్తానని తెలిపారు. విజయవాడ నగర పరిధిలో గల అన్ని సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఓడర్ కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేసి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓడర్ కంట్రోల్ యూనిట్ను ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవి పాడైపోయినప్పుడు అలారం , సెన్సార్ ద్వారా పనిచేయుటకు స్కాడా సిస్టం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలేజ్ విద్యార్థులకు తమ చదువుల్లో భాగంగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ లను చూపించే క్రమంలో కేవలం హెడ్ వాటర్ వర్క్స్ అనే కాకుండా సిబిహెచ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను చూపిస్తూ వాటిలో జరిగే ఇంజనీరింగ్ విషయాలను పిల్లలకు తెలియజేసేటట్టు ప్రతి యూనిట్ దగ్గర అది చేసే పని వివరించే సైనేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిడో ప్రాజెక్ట్ ద్వారా ఎస్ టి పి లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి తమకు నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జున్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కే షమ్మీ, పర్యవేక్షణ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో పునాదిరాళ్లు నేటి విద్యార్థినులే...... మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా గురువారం మచిలీపట్నం ప్రభుత్వ లేడి యాంప్తుల్ గవర్నమెంట్ జూనియర్ బాలికల కళాశాల మరియు లేడీయాంప్తుల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన వేరువేరు కార్యక్రమాల్లోరాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు కృష్ణాజిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ డాక్టర్ ఎం లక్ష్మీ కుమారి, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ కొల్లు జ్ఞాన సాయిఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వం కలిసి అడుగు వేసినపుడే అభివృద్ధి సాధ్యమని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. స్కూల్ డెవలప్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం.. మంచి ఫలితాలని సాదిస్తున్నాం. ఎయిడెడ్ స్కూల్లను ఆక్రమించుకోవడానికి జగన్ రెడ్డి ప్రయత్నించాడు. కూటమి వచ్చాక స్కూల్ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. పిల్లలకు ఒత్తిడి లేని విద్యా వ్యవస్త ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. స్థలం ఇవ్వడంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆస్తులు దానం చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు. పిల్లలకు మెరుగైన్ అజీవితం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ ఎవరైతే జీవితంలో విద్యార్థిది దశలో కష్టపడతారో వారు మాత్రమే విజయాల అంచులు వెళతారని అన్నారు నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్ స్ఫూర్తితో గురు పౌర్ణమి రోజున రాష్ట్రవ్యాప్తంగా బృహత్తర కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి సరళ కుమారి కళాశాల లెక్చరర్ లంకెశెట్టి హరినాథ్ బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కాన్ని పరబ్రహ్మం లోగిశెట్టి స్వామి గణ్ణిశెట్టి గోపాల్ విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఫోటోలు క్రీడలో నిర్వహించారు గత ఏడాది అత్యధిక మార్కులు పొందిన విద్యార్థినిలకు కళాశాల లైబ్రరీను నగదు బహుమతిని అందజేశారు అందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు

# గురు పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి





**విజయవాడ పశ్చిమ జూలై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గురు పౌర్ణమి సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పలు చోట్ల ఉన్న సాయి బాబా మందిరాలలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమలలో దేవాదాయ శాఖ మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని బాబా వారికి పూజ కార్యక్రమం నిర్వహించి బాబా వారి ఆశీస్సులు పొందారు. పలు దేవాలయాల్లో గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. స్థానిక పూర్ణనందపేట శ్రీ షిర్డీ సాయి బాబా ధన్య మందిరం నందు శ్రీ షిర్డీ సాయి సత్సంగ మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూర్ణిమ మహోత్సవములలో పాల్గొని బాబా వారికి పూజ కార్యక్రమం నిర్వహించి బాబా వారి ఆశీస్సులు పొందారు. స్థానిక భవానీపురం, బబ్బూరి గ్రౌండ్ కరకట్ట మీద శ్రీ దాసాంజనేయ సహిత షిర్డీ సాయి బాబా మరియు ఉమా రామలింగేశ్వర స్వామి వార్ల మందిరం నందు నిర్వహించిన 25వ గురుపూర్ణిమ మహోత్సవములలో పాల్గొని బాబా గారిని దర్శించుకొని, వారికి పూజ కార్యక్రమం నిర్వహించి బాబా వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. స్థానిక విద్యాధరపురం, చెరువు సెంటర్ వద్ద గల శ్రీ షిరిడి సాయి బాబా మందిరం నందు శ్రీ షిర్డీ సాయి సేవ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూర్ణిమ ఉత్సవములలో పాల్గొని బాబా గారిని దర్శించుకొని, వారికి పూజ కార్యక్రమం నిర్వహించి బాబా వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. స్థానిక చిట్టినగర్ వెనుక గల దత్తాత్రేయ సాయి బాబా గుడి నందు నిర్వహించిన గురుపూర్ణిమ మహోత్సవములలో పాల్గొని బాబా గారిని దర్శించుకొని, వారికి పూజ కార్యక్రమం నిర్వహించి బాబా వారి ఆశీస్సులు పొందారు. స్థానిక బంగారయ్య కొట్టు సందు లోగల శ్రీ శివ నాగ మందిరం నందు నిర్వహించిన గురుపూర్ణిమ మహోత్సవములలో పాల్గొని బాబా గారిని దర్శించుకొని, వారికి పూజ కార్యక్రమం నిర్వహించి బాబా వారి ఆశీస్సులు పొందారు. స్థానిక చిట్టినగర్ కుండల మార్కెట్ వద్ద గల శ్రీ గంగానమ్మ దుర్గా మారెమ్మ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న ఆషాడ మాస మహోత్సవం. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గురుపూర్ణిమ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కె.బి.ఎన్ 'ఐ' హబ్ ప్రారంభం



**విజయవాడ పశ్చిమ, జూన్ 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**డిగ్రీ స్థాయి నుంచే విద్యార్థుల్లో వ్యాపార నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించాలని, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ కార్యక్రమానికి యువతరమే కీలకమని ప్రముఖ వ్యాపారవేత్త, ఎ.ఆర్.ఎస్.వి. బీఈడీ కళాశాల కార్యదర్శి మాజేటి సతీష్ అన్నారు. కె.బి.ఎన్ కళాశాలలో ఏర్పాటుచేసిన 'కెబిఎన్ ఐ హబ్' కేంద్రాన్ని గురువారం సతీష్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి అధికంగా ఉంటుందని, వారిలో వ్యాపార నైపుణ్యాలు పెంచి, దేశాభివృద్ధికి వారి శక్తిని ఉపయోగించేలా తీర్చిదిద్దాలన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ వివిధ అంశాలపై తమ విద్యార్థులు ఇప్పటికే ఆరు స్టార్టప్ లు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ స్టార్టప్ ల ప్రారంభం, పెట్టుబడి ఏర్పాటు తదితర విషయాల గురించి ఐ హబ్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఇతర కళాశాలల విద్యార్థులు కూడా ఈ కేంద్రం ద్వారా సహాయం పొందవచ్చన్నారు. డాక్టర్ జి.మోహన షీలా, డాక్టర్ కె.వి.ఎన్.ఆర్. సాయికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పన

**చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, జులై 10(వార్తా ప్రభ ప్రతినిధి):**తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి పిల్లల భవిష్యత్తు గురించి చర్చించుకునే అవకాశం ఈ సమ్మేళనాల కల్పిస్తాయని కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తెలిపారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాక సామాజిక సేవా భావం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా మానసిక స్థైర్యం కలిగి ఉండాలి అన్నారు. స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో గురువారం జరిగిన మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న మరో అతిధి చనుమోలు నారాయణ మాట్లాడుతూ తల్లికి వందనం వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఏ విద్యార్థి చదువు దూరం కాకుండా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారుతల్లికి వందనం ద్వారా తల్లి ప్రాధాన్యతను తెలపడం, ఇతర మహిళల పట్ల గౌరవభావం పెంచడమే ప్రధాన లక్ష్యమన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నజీఫ్ పాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు పెంచడానికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సమ్మేళనానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి అధ్యక్షత వహించారు. కళాశాల అడ్వైజర్ షేక్ అన్వర్, కౌన్సిలర్లు వి అమ్మాజి, యు గోపాలరావు,పులి దాసు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు

## జూపూడిలో ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం పంచాయతీ

**ప్రస్తుతం ఉన్న వ్యక్తిని కొనసాగించాలని కార్యాలయం ఎదుట ధర్నా**




**ఇబ్రహీంపట్నం, జులై 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని జూపూడి ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం రచ్చకు దారితీసింది. పంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ కాకి దేవమాత అధ్యక్షతన గురువారం జరిగింది. 12 మంది సభ్యులకు గాను తొమ్మిది మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు, కొత్త వ్యక్తి చేరికపై చర్చ జరిగింది. గతంలో గంజాయి కేసులో పట్టుబడ్డ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ధారావత్ ప్రసాద్ నాయక్ ను తొలగించగా మూడు నెలల క్రితం బాబూరావు అనే వ్యక్తి చేరాడు. కాగా ప్రసాద్ నాయక్, భూక్యా నాగేశ్వరరావులు మళ్లీ అప్లికేషన్లు పెట్టుకున్నారు. గంజాయి కేసులో ఉన్న ప్రసాద్ నాయక్ ను తిరిగి తీసుకోవడం కుదరదని, నాగేశ్వరరావును నియమించాలని తొమ్మిది మంది పాలకవర్గ సభ్యులు తీర్మానాన్ని ఆమోదించారు. అయితే ప్రస్తుతం పనిచేస్తున్న బాబూరావుకు మద్దతుగా కొంతమంది గ్రామస్థులు గ్రామ సచివాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. బాబూరావును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని చెప్పారు. దీనిపై పాలకవర్గ సభ్యులు అంగీకరించలేదు. నాగేశ్వరరావునే ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకునేందుకు పాలకవర్గం ఆమోదం తెలపడంతో దాదాపు ఆయన పేరు ఖాయమైనట్లు తెలిసింది. ఈ విషయమై ఎంపీడీవో సునీత శర్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ప్రమీలను వివరణ కోరగా తీర్మానం కాపీ తమకు అందలేదన్నారు. కాపీ అందితే ఉన్నతాధికారులకు పంపుతామని చెప్పారు. పంచాయతీ పాలకవర్గం తీర్మానం మేరకే నియామకం ఉంటుందన్నారు.

## ఏలూరు లో భారీ అగ్ని ప్రమాదం

**ఏలూరు, జులై 10 (వార్తా ప్రభ ప్రతినిధి):**:ఏలూరు వన్ టౌన్ పరిధి వంగాయగూడెం క్యాన్సర్ హాస్పిటల్ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది, పరుపులు తయారు చేసే గోడౌన్ లో అగ్ని ప్రమాదం సంభవించి మంటలు భారీగా ఎగసిపడ్డాయి. ఈ నేపథ్యంలో మంటలు భారీగా పొగ కమ్మేసింది. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ సుగుణ రెడ్డి పురస్కారం



**కాకినాడ,జూలై 10 (వార్తాప్రభ) :** ఆదిత్య విద్యా సంస్థల డైరక్టర్,రెడ్ క్రాస్, కాకినాడ జిల్లా వైస్–ఛైర్మన్ డాక్టర్ సుగుణ రెడ్డి గవర్నర్ ఎస్.నజీర్ అహ్మద్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ పురస్కార్ అవార్డును అందుకున్నారు. ఈనెల 9వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన రెడ్ క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గవర్నర్ ఎస్.నజీర్ అహ్మద్ విచ్చేయగా,రెడ్ క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ వై.డి.రామారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వరుసగా 7 సంవత్సరములపాటు అత్యుత్తమ సేవలను అందిస్తున్నటువంటి కాకినాడ రెడ్ క్రాస్ సంస్థకు సంవత్సరముల పాటు ప్రథమ స్థానం కైవసం చేసుకుంటుంది. 2022, 23, 24 సంవత్సరములకు ప్రథమ స్థానం అవార్డును గవర్నర్ ఎస్. నజీర్ అహ్మద్ రాష్ట్ర అధ్యక్షులు వై.డి. రామారావు చేతుల మీదుగా రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ సుగుణ రెడ్డికి అవార్డు ప్రధానం జరిగింది. ఆదిత్య విద్యాసంస్థలు అవార్డు గ్రహీత డాక్టర్ సుగుణ రెడ్డికి హర్షం వ్యక్తం చేసారు. కాకినాడ రెడ్ క్రాస్ ప్రథమస్థానంలో నిలిపినందుకు కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసారు. ఆదిత్య డిగ్రీ కాలేజీలు సమాజసేవా కార్యక్రమాలలో కూడా ఎంతో ప్రోత్సాహకంగా పనిచేసినందుకు, అత్యధిక స్థాయిలో బ్లడ్ యూనిట్లను ఆదిత్య విద్యార్థులు రక్తదాన క్యాంప్ ద్వారా అందజేస్తున్నందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. రక్తదాన శిబిరాలకు ఆదిత్య విద్యార్థులు ఎప్పుడూ ముందు ఉంటారని హర్షం వ్యక్తం చేసారు. ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్.సుగుణ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## మహావీర్ మెమోరియల్ జూనియర్ కళాశాల లో ఘనంగా తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం




**గుంటూరు,జూలై 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈరోజు మహావీర్ మెమోరియల్ జూనియర్ కళాశాల లో విద్యార్థుల తల్లితండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ షా లలిత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ గారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తమ కళాశాల విద్యాబోధన చేస్తుందని, అంతే కాకుండా ప్రతి ఒక్క విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొనుట,వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించి మంచి మార్కులు వచ్చే విధంగా చేసేటువంటి కార్యకలాపాలు తమ కళాశాల అధ్యాపక వర్గం చేస్తుందని,ప్రభుత్వం ఇస్తున్న తల్లికి వందనం వంటి పథకాలను వినియోగించుకుని జీవితాలలో అత్యున్నతస్థితికి చేరుకోవాలని, విద్యార్థులు కూడా తల్లితండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతగా ప్రతి రోజు కళాశాల కు విచ్చేసి చక్కగా చదువుకోవాలని తెలియచేశారు. తల్లితండ్రులు కూడా మీ పిల్లలు ఇంట్లో ఏమి చేస్తున్నారో, మొబైల్ ఎక్కువగా వినియోగించుటం, ఏమైనా చెడు అలవాట్లకు బానిసలుగా మారడం వంటివి గమనిస్తూ ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఛైర్మన్ దినేష్ , కోశాధికారి రాజేష్ బబ్, ప్రిన్సిపాల్ రూబెన్ రాజు , ఈ కార్యక్రమ పరిశీలకురాలు జయలక్ష్మి , కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న తల్లితండ్రులకు కళాశాల యాజమాన్యం భోజనం ఏర్పాటు నిర్వహించడం జరిగింది.

## వీరవల్లి సహకార పరపతి సంఘం సమితి నూతన అధ్యక్షులు గా కలపాల వీ.ఎన్.ఎస్ ప్రసాద్ (నాని)



**హనుమాన్ జంక్షన్,జూలై 10 (వార్తాప్రభ) :** వీరవల్లి సహకార పరపతి సంఘం సమితి నూతన అధ్యక్షులు, డైరెక్టర్లుతో త్రిమిన్ కమిటీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గా నియతమైన కలపాల వివిఎస్ ప్రసాద్ (నాని), డైరెక్టర్లు నాగరాజు, చెన్న కేశవులు, కలిసి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన అవకాశాన్ని వినియోగించి బ్యాంకుల ద్వారా రైతులకు మరింత సేవలు అందిస్తాము అని తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొత్తగా నియమితులు ఐన సభ్యులకి అభినందనలు తెలియచేశారు.

## అందరూ సహకరిస్తేనే అభివృద్ధి

### -గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలన్న ఆరోగ్య విస్సన్నపేట గా ఎదగాలన్న డ్రైనేజీ వ్యవస్థ బాగుండాలని షాపుల యజమానులు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో వరాహాలు సంచరించకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వరాహ ఫారం లను గ్రామాల వెలుపల ఏర్పాటు చేసుకునేందుకు పందుల పెంపకం దారులకు ఆదేశాలు ఇవ్వాలని సర్వత్రా విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు.. ఆలయాలకు పోటెత్తిన భక్తులు







**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీశంకరపురంలోని గౌరీశంకరస్వామి ఉపాలయమైన షిరిడీ సాయి ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు, రాజేశ్వరి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హారతులిచ్చారు. పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ షిరిడీ సాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఎంతో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్న సమారాధనలో రమారమీ 3వేలమందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఆనంద్, యశోధ బాబులు పాల్గొన్నారు. ప్రతినెలా ఆఖరి గురువారం అన్న సమారాధన నిర్వహణకు భక్తులు తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు.

**శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారీ ఆధ్వర్యంలో.. :** శ్రీ ద్వారకా సాయి సేవా సమితి గురు పౌర్ణమి వేడుకలు ఐదవరోజు గురు పౌర్ణమి అద్భుతముగా అభిషేకాలతో అష్టోత్తరాలతో వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భక్తులు విరివిగా పాల్గొన్నారు. భాగవత పారాయణము కందేటి నాగలక్ష్మి వారి బృందం చే అదే రీతిగా ఆధ్యాత్మిక ప్రసంగము రిటైర్డ్ లెక్చరర్ దండమూడి సీతారామస్వామి చెప్పడం జరిగింది. తరువాత ఆలయ ఈవో వేణుగోపాల్ ని సత్కరించారు. తీర్థప్రసాదాల అనంతరము అన్నదాన కార్యక్రమం 400 మందికి చేశారు. సాయంత్రము గురుపూజ కార్యక్రమం జరుగగ ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**దేవాది దంపతుల ఆధ్వర్యంలో వస్త్రదానం, అన్నదానం.. :** గురుపౌర్ణమి సందర్భంగా ఈరోజు స్థానిక ధనియాల పేటలో దుర్గమ్మ గారి ఇంటి వద్ద దేవాది నాగేశ్వరరావు మహాలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంద్రాజు సాంబశివరావు, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు చేతుల మీద పేదలకు వస్త్రదానం, అన్నదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు 27వ వార్డు పార్టీ నాయకులు నీరుదు సురేష్, 32వ వార్డు అధ్యక్షులు బుజ్జి, 33వ వార్డు అధ్యక్షులు కోడూరు ప్రభు, మూడెడ్ల శ్రీధర్, వార్డ్ పార్టీ నాయకులు లింగం శెట్టి లక్ష్మి టెక్కలి నాగరాజు దత్తి రామారావు, దేవాది సతీష్, మార్గాని లలిత కుమారి, పీర్ సాయిబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు

● రుద్రపాక జూనియర్ కళాశాలలో మెగా పీటీఎంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే రాము..







**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలు తిలకించిన అనంతరం మెగా పీటీఎం సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యాసంస్థలు మనకు దూరంగా వెళ్లిపోయాయనీ, విద్యా సంస్థల గేట్ల వరకే తల్లిదండ్రులు పరిమితం అయ్యారని ఆయన అన్నారు. ఇలాంటి సమావేశాల ద్వారా పిల్లల చదువు గురించి తల్లిదండ్రులకు చెప్పడం ద్వారా విద్యార్థికి మరింత స్వేచ్ఛగా చదువు చెప్పి విద్యాబుద్ధులు నేర్పేందుకు ఉపాధ్యాయులకు మరింత అవకాశం లభిస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. పిల్లలు స్వేచ్ఛగా చదువుకుంటూ, లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాము స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సరదాగా మాట్లాడుతూ వారితో కలిసి ఎమ్మెల్యే రాము మధ్యాహ్నం భోజనం చేశారు. మెగా పిటిఎం సమావేశంలో గుడివాడ నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ నుకాలమ్మ, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, డి.సి ఛైర్మన్ నానా రావు, టిడిపి నాయకులు అందుగుల యేసుపాదం, ఉప్పల వెంకటేశ్వర రావు, తమ్మారెడ్డి శ్రీను, తాతినేని మురళి, కళాశాల ప్రిన్సిపాల్ పీబి సాల్మన్ రాజ్, ఎంఈఓ దేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్‌పిఎస్ స్కూల్, గుడివాడలో.. :** గురువారం ప్రభుత్వం ఎస్‌పిఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం లో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, స్టేట్ వేర్ హౌస్ ఛైర్మన్ రావి వెంకటేశ్వర రావు, ఎన్టీఆర్ స్టేడియం వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు మరియు గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము సతీమణి వెనిగండ్ల సుకదా, శ్రీకాంత్ లు మాట్లాడుతూ విద్యార్థి దశలో తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, సుంకర వెంకట్, వై శ్రీనివాస రావు, నలి భవాని, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

**విద్యలో రాణించి ఉన్నత స్థానాల్లో ఉండాలి.. :** స్థానిక గౌరీ శంకర్ పురంలో బి.ఎస్.ఎన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, బిల్లపాడు సచివాలయం వెల్త్ అసిస్టెంట్ ఆఫీసర్ బుదుమూరు వాయునందనరావు లు పాల్గొన్నారు. విద్యార్థులతో వారు కాసేపు అప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మజ్జాడ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యలో రాణించి ఉన్నత స్థానాల్లో ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల విద్యపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బెండి సత్యనారాయణ (బి.ఎస్.ఎన్), కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**బొమ్ములూరు హై స్కూల్ నందు.. :** గుడివాడ నియోజకవర్గ బొమ్ములూరు గ్రామంలో హై స్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్త శివరామకృష్ణ (చంటి) విద్యా కమిటీ ఛైర్మన్ టిడిపి నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా చంటి మాట్లాడుతూ అన్నిట్లో విలువైనది విద్య విద్య అభ్యసించిన వారందరూ పై స్థాయిలోకి వెళ్లారు విద్యను మరువద్దు అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లల్ని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## శ్రీ కొండాలమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఆషాడ సారే సమర్పించిన ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆషాడ మాసోత్సవాల్లో భాగంగా జరుగుతున్న శ్రీ శాకంబరీ దేవి వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఉదయం పాల్గొన్నారు. ముందుగా దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మేళ తాళాలు, డప్పు వాయిద్యాల మధ్య మధ్య అమ్మవారికి సమర్పించనున్న ఆషాడ సారే(పట్టు వస్త్రాలను) శిరస్సుపై ఉంచుకొని, దేవస్థానం సమీపం నుండి ఊరేగింపుగా తీసుకొచ్చిన ఎమ్మెల్యే రాము, ఏపీ స్టేట్ వేల హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు ప్రదక్షిణల చేసి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి సమర్పించారు. శ్రీ శాకంబరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే రాము, రావి కుటుంబ నేతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,రావి వారితో ఉన్న కూటమి నేతలకు వేద పండితులు వేద ఆశీర్వచనాలను అందించగా.. దేవాదాయ శాఖ అధికారులు దేవస్థాన సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రంతో గౌరవ సత్కారం చేసి, అమ్మవారి ఫోటో, లడ్డు ప్రసాదాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డు ఛైర్మన్ పొట్లూరి రవి, దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, వల్లభనేని వెంకటరావు, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని రంగబాబు, కొడాలి రామరాజు, జనసేన నాయకులు తోట చిన్నారి, అడపా బాబి, కటకం కొండ, కూనప రెడ్డి ప్రతాప్, సింగంశెట్టి రామాంజనేయులు, మండల టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్,జూలై 10 (వార్తాప్రభ) :** కూకట్‌పల్లిలో వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టమైన డిమాండ్లు చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సామాజిక మాధ్యమ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్తీ కల్లు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## పోసినవారి పాలెం లో సుపరిపాలనలో తొలి అడుగు



**పెదన,జూలై 10 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోసినవారిపాలెం గ్రామం లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలును ప్రజలకు వివరించి, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులుకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాసరి రజిని సిరివెళ్ల శ్రీను గోపి నాగబాబు కాసగాని శ్రీనివాస రావు,ఎన్ ఏ బేగ్ గంజాల గోవర్ధన్ అన్నం హరి రామ కృష్ణ, తమ్మన శ్రీనివాసరావు,జన్ను ప్రసాద్ కట్ట మునేశ్వరరావు శయన సోమయ్య, సర్పంచ్ మహమ్మద్ రఫీ పేరం రాజు కాట్రేడ్డి నాగ మురళి కాట్రగడ్డ రత్నబాబు సమ్మెట శేఖర్ ఎజ్జు శివాజీ, తోట వేణు అమ్మిరెడ్డి నరసింహారావు, పోలగాని గోపాలరావు బత్తిన రామకృష్ణ వాకలయ్య గంజాల మారయ్య అమిరెడ్డి మణికంఠ ఓలేటి శ్రీనివాసరావు నాయకులు కార్యకర్తలు అధికారులు బూత్ యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇ టెక్నో స్కూల్ లో మెగా పీటీఎమ్ 2.0



**అమలాపురం,జూలై 10 (వార్తాప్రభ) :** నారాయణ ఇ టెక్నో స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆజ్ఞానుసారం మెగా పీటీఎమ్ 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి లాబ్ ఇంచార్జి డి.కాశి విశ్వేశ్వర రావు విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్. రామచంద్రం మాట్లాడుతూ తల్లికి వందనం, గర్ల్ చైల్డ్ సెక్యూరిటీ మరియు ఏక్ పేడ్ మా కె నామ్ వంటి విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే ముఖ్య అతిధి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థికి చదువుతోపాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని ఆటలు ద్వారా ఆరోగ్యవంతులు అవుతారని ఆయన తెలియజేశారు. అమలాపురం డివిజన్ నారాయణ ఏజీఎం ఎన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయ మధ్య జరిగే ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిలు ఏ. వెంకటేశ్వరరావు, కె. విజయలక్ష్మి, ఏవో మురళీకృష్ణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు మండలంలో ఘనంగా జరిగిన మేఘా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు





**హనుమాన్ జంక్షన్,జూలై 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మేఘా పేరెంట్స్ & టీచర్స్ సమావేశాలు అత్యంత ఆనందంగా బాపులపాడు మండలం లో పలు పాఠశాల ల్లో కాలేజీల్లో జరిగాయి. పెరికీడు సౌత్ మండల పరిషత్ స్కూల్ లో హెచ్ ఎం జి.లీల సుగుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, వైస్ ప్రెసిడెంట్ మజ్జి దీవెన కుమార్, ఆదర్శ రైతు తాడి నాగేశ్వరరావు, మాజీ సైనికులు దుప్పల రంగారావు, జనసేన వీర మహిళ బందారు ప్రసన్న ,అంగన్వాడి టీచర్ గొట్టాపు రజినీ, టీచర్ నవరంజని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కాగా కానుమోలు, బాపులపాడు, అప్పనవీడు జిల్లా పరిషత్ హైస్కూల్లో , హనుమాన్ జంక్షన్ జె ఎం జె మహిళా కాలేజి లో మేఘా పేరెంట్స్ సమావేశాలు అత్యంత ఆనందంగా నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మేఘా పేరెంట్స్ సమావేశాలు అత్యంత ఆనందంగా పండుగ వాతావరణంలో అరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్, జన సేన సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు ,మాజీ జెడ్ పి టి సి సుంకర సుభాష్ చంద్రబోస్, మాజీ సర్పంచ్ కడగల శ్రీనివాస్ , బాపులపాడు హెచ్ ఎం శ్రీనివాస్, కానుమోలు హెచ్ ఎం పద్మజ, అప్పనవీడు హెచ్ ఎం పుష్పవతి , జె ఎం జె ప్రిన్సిపాల్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి అవతారంలో ముత్యాలమ్మ తల్లి..



**విజయవాడ,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక కస్తూరిభాయి పేటలో వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు శాఖాంబరి అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి సేవలో తరించారనీ, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు పొందారని దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ముక్కామల వెంకటేశ్వర రావు, కన్వినర్ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రెసిడెంటు బుర్ర వెంకన్న, సెక్రెటరీ బింగి యాదయ్య(గిరి), కోశాధికారి నిమ్మల కుమార్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేలకొండపల్లి షిరిడి సాయిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాగిత



**పెడన,జూలై 10 (వార్తాప్రభ) :** మండల పరిధి లోని నేలకొండపల్లి గ్రామంలో గత 16 సంవత్సరాల క్రితం నిర్మించిన షిరిడి సాయి మందిరం వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున సాయినాధుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కూడా ఆలయాన్ని సందర్శించి సాయిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 800 మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సమ్మెట వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలను జరిగాయి.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పిన్నింటి రత్తయ్య...



**కృత్తివెన్ను,జూలై 10 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం కొమళ్ళపూడి, కృత్తివెన్ను, లక్ష్మీపురం లాకులు దగ్గర సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భముగాప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వలవలతాతాజి, కొప్పర్తిరంగారావు, అందెశీతారామా ఒజనేయులు,పులగంఏసుబాబు, పులగం బుజ్జి,కొప్పర్తి భాస్కరరావు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పల్లిపాలెం హైస్కూల్ నందు ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం...



**కృత్తివెన్ను,జూలై 10 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశం 2.o ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు టి వి ప్రసాదు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో విద్యార్థుల తల్లితండ్రులు, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు ,గ్రామపెద్దలు,పలువురు దాతలు పాల్గొన్నారు. ముందుగా అసెంబ్లీ సమావేశం అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ విద్యా కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం విద్యార్థుల ప్రగతి పై సమీక్ష నిర్వహించారు.ఆపై పలువురు వక్తలు ప్రసంగించారు.తదుపరి తల్లిదండ్రులతో టగ్ ఆఫ్ వార్,మరియు పాటలతో పండుగ వాతావరణం తలపించింది.విద్యార్థుల ఆట పాటలతో ప్రాంగణం ఉల్లాసంగా గడిపారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అందరూ కలిసి సామూహికంగా కలిసి చేసినారు. ఈ కార్య క్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మోకా రామకృష్ణ,గ్రామ పెద్దలు బొడ్డు యేసు బాబు,పెదసింగు రామాంజనేయులు,తిరుమాని నరసింహస్వామి,బొడ్డు నాగరాజు,నాగిడి చెన్నకేశవ రావు , ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి సన్నిధికి పోటెత్తిన భక్తులు



**విస్సన్నపేట,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గురు పౌర్ణమి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ షిరిడి సాయి సేవా మందిరంలో జరుగు ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం 6:20లకు చందనాభిషేకం ఎనిమిది గంటలకు శ్రీ షిరిడి సాయినాథ స్వామివారి అలంకరణ నిత్య పూజ 8 గంటల 15 నిమిషాలకు పల్లకి ఉత్సవములు ఎనిమిది గంటల 30 నిమిషాలకు శ్రీ సాయి సహస్రనామార్చన 9:30 నిమిషాలకు గురుపూజ ఉత్సవ మహోత్సవములు 11 గంటలకు అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమంలో నిర్వహించారు. 4000 మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - ఏం.ఎల్. ఏ. అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 10 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలకి చెందిన పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన 6,00,000/- ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి మంజూరి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,పురెందర్ రెడ్డి,నాని, సర్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పేరెంట్స్ టీచర్స్ డే

- పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య..





**పెనుగంచిప్రోలు,జూలై 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రాండ్ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తున్నదని ,అమలు చేస్తున్న విద్యా పథకాలను తెలియజేయడం చదువు నాణ్యతను పెంచడం దీని లక్ష్యమని, అలాగే పేరెంట్స్, టీచర్స్ డే అనేది పాఠశాలల్లో చదువు కుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒకే వేదిక పై కీ తెచ్చే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఏం.ఎల్. ఏ. శ్రీరామ్ రాజ్ గోపాల్ పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా, వ్యక్తి త్వవికాసం లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయడం అని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. గురువారం నాడు స్థానిక స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం, నక్కా.బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని అప్పట్లోనే పాఠశాలకు ఇచ్చి వితరణ చాటుకున్న స్వామి గోపాలరావును ఆయన అభినందించారు. దాదాపు ఇరవై వేల విలువైన క్రీడా సామాగ్రిని ఆయన సొంత నిధులతో పాఠశాలకు అందజేశారు. ప్రవాస భారతీయుడు పూర్వ విద్యార్థి గింజపల్లి వినయశేషు వేలాది రూపాయల విలువైన ప్రింటర్ పెన్ డ్రైవ్ లను పాఠశాలకు శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా అందించారు. తదుపరి ప్రతిభావంతులైన విద్యార్థినుల తల్లులను, విద్యాదాత స్వామి గోపాలరావును ఘనంగా సన్మానించారు. యం.ఇ.ఓ. డి.రవీంద్ర పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఊట్ల నాగమణి, ఎంపిటిసి సభ్యురాలు జంగం వీరమ్మ, మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బుద్ధవేమన, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ , మహమ్మద్ ఆజాద్, తహసిల్దార్,లక్ష్మి శాంతి, ఎం పీ డిఓ, జి. శ్రీను ,స్థానిక ఎస్ ఐ, అర్జున్,ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, వేగినేటి రమణ, బండి రాఘవ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరకు విద్యాశాఖ నిబంధనల ప్రకారం భోజనాన్ని ఏర్పాటు చేశారు.

# వీరవల్లి పిఏసిఎస్ నూతన చైర్మన్ కలపాల నాని ను అభినందించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్,జూలై 10 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలకు నూతనంగా చైర్మన్ గా కలపాల నాని నియమించబడ్డారు.. ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును నూతన అధ్యక్షుడు కలపాల నాని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. సొసైటీ చైర్మన్ గా తమకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కలపాల నాని కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన సహకార వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు మరింత అండగా నిలవాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నూతనంగా నియమించబడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల చైర్మన్ కలపాల నానికి సూచించారు. పూర్తి పారదర్శకతతో నిస్వార్థంగా సేవలందించి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అకాంక్షించారు. చైర్మన్ పదవికి నాపేరు ప్రకటిచిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సీఎం చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు రైతులకు అన్ని విధాల అండగా ఉండేలాగా కృషి చేయాలని కలపాల నాని తెలియజేశారు.. కలపాల నాని చైర్మన్ గా నియమించడటంతో వీరవల్లి గ్రామ ప్రముఖులు, పలువురు రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కలిసిన వారి కలపాల రాజబాబు ,కలపాల శ్రీనివాసరావు పిల్లా రామారావు , లంక అజయ్, అమృతపల్లి సూర్యనారాయణ నళిని కాంత్, లంక కిషోర్ , చిలకంటి రమేష్ పలువురు పాల్గొన్నారు,.

# విద్యారంగంలో ఎన్నో మార్పులు తెస్తూన్న చంద్రబాబు, లోకేష్ లు..

**- టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి పాతర్ల రమేష్**





**అమరావతి, జూలై 10 (వార్తాప్రభ) :** రాష్ట్రములో పేరెంట్స్ టీచర్లు ఆత్మీయ సమావేశంలో అందరూ భాగ్య స్వాములు కావాలని విద్యార్థుల భవిష్యత్ కోసమే విద్యారంగంలో ఎన్నో మార్పులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు తేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో పెనుమాక జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన పేరెంట్స్ టీచర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో ప్రభుత్వ పాఠశాలకు ఐదు లక్షల మంది విద్యార్థులను దూరం చేసి విద్యార్థులకు తీరని అన్యాయం చేశాడని ఆయన విమర్శించారు. రాష్ట్రములో విద్యారంగం సమాజ భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధిస్తుందని తెలుగుదేశం నేతృత్వంలో కూటమి ప్రభుత్వం విద్యాసంస్థలలో విప్లవాత్మక మార్పులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. దేశంలోనే తొలిసారిగా విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు దాతలను ఒకే వేదికపై ఆత్మీయంగా కలిసే పాఠశాల పండుగ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు టీచర్స్ మీటింగ్ మెగా పిటిఎం 2.0 రాష్ట్ర విద్య వ్యవస్థలో కొత్త వరుడని సంస్కృతికి బీజం వేశారని ఆయన తెలిపారు. తల్లిదండ్రులకు పాఠశాలలకు దగ్గర చేసే విద్యార్థి విద్య భాష్యం ప్రమాణంలో సమిష్టి జాబుదారీతనం పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని ఆయన తెలిపారు. రాష్ట్రములో 44956 పాఠశాలల్లో ఈరోజు పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జరిగాయని 25.46 లక్షల మంది తల్లిదండ్రులు 27.395 మంది పూర్వం విద్యార్థులు 2200 మంది దాతలు 36,918 మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. పెనుమాక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పేరెంట్స్ అధ్యాపకులు ఆత్మీయ సమావేశంలో పాతర్ల రమేష్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ జొన్నాడ ఆనంద వరప్రసాద్, హైకోర్టు న్యాయవాది మేడూరి వరప్రసాద్, సీనియర్ న్యాయవాది వడేశ్వరం ప్రసాద్, డాక్టర్ గరికపాటి రమేష్, తెలుగుదేశం నాయకులు నాగరాజు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నివాసరావు వందేమాతరం, హైస్కూల్ రమేష్ , మంగళగిరి మండలం లోని వెంకటరెడ్డి పాలెం స్కూల్ జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# పెద్దకల్లేపల్లిలో శ్రీ దుర్గా అమ్మవారి కి శాకంబరీ అలంకరణ



**మోపిదేవి / అవనిగడ్డ,జూలై 10 (వార్తాప్రభ) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన పెదకల్లేపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ దుర్గా అమ్మవారి కి శాకంబరి అలంకరణ నిర్వహించారు. ఆషాడ మాసంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ శాఖంబరి అలంకరణ గురువారం నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ్ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు ప్రసాద్ మరియు విజయ్ కుమార్ల ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వివిధ రకాల కూరగాయలు, పండ్లు , పూలతో అలంకరించారు. ఆషాడ మాసంలో శాఖంబరి అలంకరణ శ్రీ స్వామివారికి, శ్రీ పార్వతి అమ్మవారికి, శ్రీ దుర్గమ్మ అమ్మవారికి నిర్వహించగా, పెదకళ్ళేపల్లి గ్రామ-స్తులు ఆషాడ మాస సారి ను శ్రీ పార్వతి అమ్మవారికి, శ్రీ దుర్గమ్మ వారికి సమర్పించారు. అలాగే మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం వేద పండితులు గణాపాటి శ్రీ నవుదూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ 30 వేల రూపాయలతో స్వామివారికి అమ్మవారి అలంకరణకు సంబంధించి కూరగాయలు పండ్లు ను వితరణగా అందజేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ రావు తో పాటు, ఆలయ అధికారి తోట చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ డే పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్..



**మచిలీపట్నం,జూలై 10 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి వన్నారు, జిల్లా పరిషత్ హైస్కూల్, చిన్న కానూరు ఎలిమెంటరీ స్కూల్, వన్నారు ఎలిమెంటరీ స్కూల్, పెద కానూరు ఎలిమెంటరీ స్కూల్స్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు ( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో గోపు సత్యనారాయణ మమేకమై ముఖాముఖీ నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కానూరు పంచాయతీ లో 421 విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా ఒకొక్క విద్యార్థి కి 13000 వేల చొప్పున మొత్తం 54,73,000 రూపాయలు కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లి ఖాతాలో జమచేసిందని అన్నారు , ప్రతి ప్రతి విద్యార్థి కూడా పట్టుదల తో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్,పీత రాము , బొమ్మిడి ఏడుకొండలు, ఈవన యేసు ,బొలిశెట్టి నాని, వీర చిన్న, హైస్కూల్ , టీచర్స్ , ఎలిమెంటరీ స్కూల్ టీచర్లు , తదితరులు పాల్గొన్నారు .

# ఆచార్య పన్యారం సాంబశివ రావు కు ఘన సత్కారం.



**మచిలీపట్నం,జూలై 10 (వార్తాప్రభ) :** గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో మచిలీపట్నం స్థానిక ప్రపంచ రచయిత కవి సాహితీవేత్త ఆచార్య పన్యాంం సాంబశివరావు ని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 712 అవార్డులు పొందిన వ్యక్తి మన జిల్లా మచిలీపట్నం వాసి కావటం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. 30 దేశాలు, 28 రాష్ట్రాలు, 9 కేంద్ర ప్రాంతాలు నుండి అవార్డులు పొందాలని త్వరలో పద్మశ్రీ అవార్డు కూడా రావాలని అందుకు తను కూడా కృషి చేస్తానని అన్నారు. వీరితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు పంతం వెంకట గజేంద్రరావు, యేసు రాజు, గంట సతీష్, బొడ్డు సునీల్, గొర్ల రాంబాబు లు ఉన్నారు

# బాల్య దశ నుండి విద్య పట్ల ఆసక్తి కలవారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

**-టిడిపి నాయకులు అనుమోలు శివ బాజీ**



**విస్సన్నపేట,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కొత్తపేట పాఠశాల నందు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు అనుమోలు శివ బాజీ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండి చదువు పట్ల ఆసక్తితో ఉండి ముందుకు వెళ్లాలని చెడు అలవాట్లకు చెడు ప్రవర్తనకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పట్ల సమాజంలో పెద్దలు పట్ల గౌరవం కలిగి తల్లిదండ్రుల ఆశయాలను సంపూర్ణంగా నెరవేర్చాలని భావి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు కరీమా ఉపాధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాకుమాను వెంకట వేణుకు "సేవా సామ్రాట్" బిరుదు ప్రధానం



**విజయవాడ,జూలై 10 (వార్తాప్రభ) :** తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈవో యూవీ రత్నం ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ ఆశీస్ స్టూడియోలో గురువారం గురు పూర్ణిమ సందర్భంగా గురుపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురిని 'సేవా సామ్రాట్' బిరుదుతో ముఖ్య అతిథులుచే గజమాల దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపిక ప్రశంసా పత్రం అందచేశారు. ఈ నేపథ్యంలో నగరానికి చెందిన పత్రికా సంపాదకులు,సంఘ సేవకులు డా.కాకుమాను వెంకట వేణును సేవా సామ్రాట్ బిరుదుతో సత్కరించి వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమానికి ముఖ్య,గౌరవ అతిథులుగా ఏపీ గవర్నమెంట్ విప్ ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్ రావు,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ,టీటీడీ ఆస్థాన విద్వాంసులు భరద్వాజ్, వేద పండితులు పంతుల వెంకటేశ్వరరావు,ఎస్వీఎస్ ప్రసాద్, జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి జ్ఞాన సుందరి,మహానటి సావిత్రి కళాపీఠం అధ్యక్షురాలు డా.పరుచూరి విజయలక్ష్మి, గిరిజన శిల్పి బోండా జగన్మోహనరావు డా.గోశాల మురళీకృష్ణ,బట్టు పేతురు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహూతులను అలరించింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## పినపాకలో విద్యార్థులకు నగదు బహుమతి



**మైలవరం,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చిన మేరకు మండలంలోని పినపాక గ్రామం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీడీపీ మండల పార్టీ నాయకుల చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. పాఠశాలలో జరిగిన పేరెంట్స్ డే వేడుకల సందర్భంగా విద్యార్థులు నగదు బహుమతిని అందుకున్నారు. 4వ తరగతి నుంచి 8వతరగతి లో మొదటి, ద్వితీయ స్థానాలు వచ్చిన విద్యార్థుల కు 10వేలు చొప్పున, 50 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జి. కొండూరు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), లంక రామకృష్ణ వరప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, వేములకొండ వెంకటేశ్వర రావు, గరికపాటి స్వామి దాసు, గాలి శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ వెంకటరావు, కవిత, కే రవి, స్కూల్ హెచ్ఎం షేక్ హుస్సేన్ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**కిర్లంపూడి,జూలై 10 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు గురు పౌర్ణమి పురస్కరించుకుని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారి దర్శించుకున్నారు. అనంతరం కిర్లంపూడి, చొల్లంగి, జగపతినగరం గ్రామ పురవీధులలో కోలాటాలతో స్వామివారి పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చదలవాడ బాబి,నక్కా అప్పలరాజు,ఆదారి నానాజీ,సూరిశెట్టి వీరబాబు,నక్కా రమణ, కర్రీ కృష్ణ బ్రదర్స్, కోడెల నల్లబ్బాయి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విలువలు పెంచేందుకే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.**



**అవనిగడ్డ,జూలై 10 (వార్తాప్రభ) :** సమాజంలో విలువలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీటీఎం కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ హైస్కూల్, 7వ వార్డ్ ఎంపీపీ స్కూల్, ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో మృగ్యమవుతున్న విలువల పరిరక్షణకు విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. అవనిగడ్డ హైస్కూలులో చదువుకున్న ఎంతోమంది గొప్ప స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు తమ తల్లులకు పాద పూజ చేశారు. ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు మొక్కలు, గ్రీన్ పాస్ పోర్టులు బహుకరించారు. అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.చల్లపల్లి శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఆవరణలో, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో కార్యక్రమాలు జరిగాయి.

## నిర్మలా హైస్కూల్ లో ఘనంగా మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**విజయవాడ,జూలై 10 (వార్తాప్రభ) :** పటమట నిర్మలా హై స్కూల్ లో గురువారం నిర్వహించిన మెగా తల్లిదండ్రుల –ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగింది. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల చురుకుగా పాల్గొనడంతో పూర్తి విజయవంతం అయ్యింది. పరస్పర సహకారం ఫలితంగా ప్రభుత్వ సూచనల అమలు దిశగా కార్యక్రమం సజావుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కిల్ ఇండియా మిషన్ కన్సల్టింగ్ అడ్వైజర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ కేసి శివ శంకర్, నిర్మలా హై స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మాథ్యూ, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ గిబి ఆంటోనీ హాజరై తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. "బాల్యం అనేది తియ్యని జ్ఞాపకం. అలాంటి అమూల్యమైన బాల్యాన్ని కోల్పోకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే" అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజంలో వేగంగా మారుతున్న ప్రతికూల ధోరణులు పిల్లలపై చెడు ప్రభావం చూపకుండా చూసుకోవడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ సమావేశం తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధాలను బలోపేతం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసింది.

# విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి భోజనం చేసిన మంత్రి పార్థసారధి



**ఏలూరు/నూజివీడు,జూలై 10 (వార్తాప్రభ) :** డొక్కా సీతమ్మ బడి భోజనంలో నాణ్యమైన పౌష్టిహారాన్ని అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడులోని ఎస్.ఆర్.ఆర్. బాలుర పాఠశాలలో 'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనంతరం విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతోపాటు, పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న డొక్కా సీతమ్మ బడి భోజనంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ లోనే నాణ్యమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యతలో ఏదైనా లోపాలుంటే వెంటనే తన దృష్టికి గాని, సబ్ కలెక్టర్ తహసీల్దార్ దృష్టికి తీసుకొస్తే, సంబంధిత ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఎంఈఓ జమలయ్య, వేములపండు శ్రీనివాస్, జెడ్పిటిసి కృష్ణం రాజు, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, తహసీల్దార్ బద్రు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ లక్ష్మి, ఏరియా హాస్పిటల్ కమిటి సభ్యులు కె. దుర్గ, ప్రభృతులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం సిబ్బంది పనితీరు మార్చుకోవాలి

- సార్, మేడం అనకపోతే మాస్టర్లు వేయరా...?
- ఎఫ్ ఏ లు జాబ్ కార్డుల వ్యాపారం మొదలుపెట్టారు.
- మేట్లు కలెక్షన్లు మొదలుపెట్టారు
- ఇకనైనా మాయల మరాఠీ పనులు మానేయండి
- ఉపాధి పనుల్లో పొరపాట్లు దొర్లితే క్షమించేది లేదు
- సామాజిక తనిఖీ ప్రజావేదికలో సిబ్బందిని హెచ్చరించిన డ్వామా పిడి రాము





**జి.కొండూరు,జూలై 10 (వార్తాప్రభ) :** ఉపాధి హామీ పథకం సిబ్బంది పనితీరు మార్చుకోవాలని, ఉపాధి కూలీలు సార్, మేడమ్ అనకపోతే ఫీల్డ్ అసిస్టెంట్లు మాస్టర్లు వేయరా? అని దోమ ప్రాజెక్టు డైరెక్టర్ రాము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందిపై మండిపడ్డారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో జి.కొండూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో 01.04.2024 నుంచి 31.03.2025 వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై గ్రామ పంచాయి తీలవారీగా జరిపిన ఆడిట్ లో గుర్తించి న అంశములపై సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన డ్వామా పిడి రాము గ్రామాల వారీగా చేసిన తనిఖీలలో ఉపాధి హామీ పనులుచేసిన కొందరి కూలీల సంతకాలు కానీ, వేలి ముద్రలు కానీ, హాజరు పట్టికలో తీసుకోపోవడం, కొలతల లో వ్యత్యాసాలు, చనిపోయిన వారి పేరుతో మాస్టర్లు వేయటం, మాస్టర్ల లో కొట్టివేతలు, దిద్ది బాట్లు ఉన్నట్లు గుర్తించారు.దీనికి కారకులైన ఎఫ్ఎ ల పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టి ఏ లు, ఎఫ్ఏ లు మరియు మేట్ ల మధ్య సమన్వయం లోపించిందన్నారు. ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో చాలామందికి వంద రోజులు పని దినాలు కల్పించక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల పూర్తి అవగాహన పెంచుకోవాలనీ, పనుల్లో నిజాయితీ చూపించాలన్నారు. ముఖ్యంగా ఎఫ్ఏ లు జాబ్ కార్డులు వ్యాపారం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.20 నుంచి రూ.30 లు విలువ చేసే జాబ్ కార్డులను 100 నుంచి 120 రూపాయల వరకు వసూలు చేయడం అంటే అని ఎఫ్ ఏ లను ప్రశ్నించారు. మరోవైపు మేట్లు కూడా కలెక్షన్లు మొదలు పెట్టారని అన్నారు. ఇకనైనా మాయల మరాఠీ పనులు మానేయాల ని హెచ్చరించారు.పనుల్లో పొరపాట్లు దొర్లితే క్షమించేది లేదన్నారు. హౌసింగ్ స్కీమ్ లో లబ్ధిదారులకు డబ్బులు చెల్లించడం లేదని తెలిపారు.

**ప్రజాధనం వృధా కాకుండా చూడండి - ఎంపీటీసీ నూతక్కి అపర్ణ**

ఉపాధి హామీ పథకంలో అవినీతి చోటు చేసుకుంటుందని, ఇకనుంచి అయినా ప్రజాధనం వృధా కాకుండా చూడాలని గడ్డ మునుగు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు నూతక్కి అపర్ణ పి.డి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, సోషల్ ఆడిట్ డిడి బి.రామారావు, జిల్లా విజిలెన్స్ఇంచార్జ్ అధికారి పార్థసారథి, ఏపీడి వెంకటేశ్వరరావు, రాణా నాయక్, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు,ఎస్ ఆర్ పి తిరుమలేష్, డిఆర్పీలు, టిఏ లు, కార్యాలయ సిబ్బంది, వీర గ్రామాల నుంచి ఉపాధి హామీ పథకం శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా మెగా పి.టి.యం. సదస్సు



**ఆగిరిపల్లి, జూలై 10 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నందు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగాపిటియం) ఘనంగా జరిగింది.ఈ సభలో గ్రామ సర్పంచ్ శ్రీమతి సిహెచ్ లక్ష్మి విక్టర్ బాబు , ఎంపీడీవో భార్గవి, ఎంఈఓ శ్రీ కొవ్వలి ఆనంద్ కుమార్, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నక్కన బోయిన. వేణు, ప్రధాన కార్యదర్శి కార్యదర్శ కొల్లిపర సాంబశివరావు , గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పామర్తి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సగ్గుర్తి లక్ష్మణరావు , టిడిపి నాయకులు మాదల సత్య కుమార్, రైతు జిల్లా అధ్యక్షులు నల్లజాల హరి బాబు , టిడిపి నాయకులు షేక్ చాన్ భాష గారు, ఎక్స్ ఎంపీటీసీ ఎం శ్రావణ్ కుమార్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎం మహేష్ , బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పవలి బాబురావు మరియు వార్డ్ మెంబర్ తోట శోభారాణి పాల్గొన్నారు. నక్కన బో యిన వేణు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఎదగాలని విద్యార్థులకు సూచించినారు. ఎంపీడీవో భార్గవి గమాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి ఉంచి ఉన్నత శిఖరాల ను అధిరోహించాలని చెప్పారు. ఎంఈఓ ఆనంద్ కుమార్, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి పుష్పలత అధ్యక్షత వహించగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ స్టూడెంట్ అవార్డు గ్రహీత కమ్మిలి సూర్యనారాయణ మూర్తి



**హనుమాన్ జంక్షన్,జూలై 10 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం శ్రీ చింతా సీతయ్య జూనియర్ కాలేజీ కానుమోలు నందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గురువారం జరిగినది. ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ బి.కృపావతి అధ్యక్షత వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఒక్క ఉద్దేశ్యాన్ని పిల్లల పేరెంట్స్ కీ విద్యార్థులకు, ఒక వరం అని చెప్పారు ఈ రోజుల్లో యువత డ్రగ్ కీ అలవాటు పడిపోతున్నారని గంజాయి మత్తులో పేరెంట్స్ ని పట్టించుకోవడంలేదని పేరెంట్స్ కి గౌరవిస్తేనే మనకి సమాజంలో నైతిక విలువలు పెంపొందించుకు ంటారని. అన్నారు.అలాగే కాలేజీ 2024 సంవత్సరానికి గాను కాలేజీ ఫస్ట్ వచ్చిన విద్యార్థునులకి ఎం.పీ.సీ లో ప్రభావతి, సి.ఇ.సి లో అయోధ్య లకి మెమెంటోస్ ఇచ్చి సన్మానం చేసారు. మా కాలేజీ కి అతిధి గా వచ్చిన మా పూర్వపు విద్యార్థి కమ్మిలి వీర వెంకట సూర్యనారాయణ కి మా కాలేజీ తరుపున బెస్ట్ స్టూడెంట్ అవార్డ్ ప్రకటించారు.అలాగే పిల్లలతల్లి దండ్రులని వాళ్ల పిల్లలు చేత తల్లిదండ్రులకి కాళ్లు కడిగి, పూలతో అభిషేకం చేశారు, ఈ కార్యక్రమం మా కాలేజీలో చేయటం చాలా సంతోషంగా ఉందని, పిల్లల యొక్క తల్లిదండ్రులు కూడా చాలా సంతోషంగా ఉన్నారని,ఇలా పాదపూజ చేయటంవల్ల తల్లిదండ్రులకు మీద ఎనలేని ప్రేమాభిమానాలు పెరుగుతాయని ఓల్డ్ స్టూడెంట్ , గెస్ట్ కమ్మిలి సూర్యనారాయణ మూర్తి అన్నారు .కాలేజీ ఎకనామిక్స్ లెక్చరర్ శేఖర్ మాట్లాడుతూ చింతా సీతయ్య కాలేజీ 1975 ఆగస్టు మాసంలో కీర్తిశేషులు చింతా శేషగిరిరావు వాళ్ల తండ్రి పేరు మీద శ్రీ చింతా సీతయ్య జూనియర్ కాలేజ్ స్థాపించారని, ఈ కాలేజీలో నేను పూర్వ విద్యార్థునేని అదృష్టం అని అన్నారు.

## ఘనంగా మెగా పీటీయం



**పోడూరు,జూలై 10 (వార్తాప్రభ) :** విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ వారధిగా ఉపయోగపడుతుందని సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ప్రదర్శించిన తల్లికి వందనం స్కిట్ పలువురి ప్రశంసలు అందుకుంది. తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు, ప్రోగ్రాం విట్నెస్ బి.మనీషా, యం.పి.టీ.సి విప్పర్తి శారద, వైస్ సర్పంచ్ కె.లోహితా దాసు,యస్ యంసి చైర్మన్ బొంతు వీరాంజనేయులు, టిడిపి మండల కార్యదర్శి శీలం వాసు, కె.చిన్ని, దాత వడ్లపాటి మోహన్ రంగ, రిటైర్డ్ టీచర్ చినరామారావు, జి. ఆంజనేయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ సన్నిధిలో చీఫ్ ఇంజనీర్ డి వి ఆర్ శేఖబాబు



**పెనుగంచిప్రోలు, జూలై 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి సన్నిధిలో గురువారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యాలయం నుండి చీఫ్ ఇంజనీర్ డి వి ఆర్ శేఖర్ బాబు, ఈఈ గంగయ్య, డి ఈ భవరి, రవి, ఆలయ అభిరుద్ధి పనులకు ఆలయ ఇంజనీర్ విభాగం వారికి పలు సూచనలు చేసి అనంతరం శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు వేదపండి తులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మ వారి శేష వస్త్రము తీర్ధ ప్రసాదాములు అందజేశారు. ముందుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కిశోర్ కుమార్, ఈ ఈ డి. రమా అమ్మ వారి చిత్రపటాలు ముగ్గురు కీ అందజేశారు.

## తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించాలి



**కంకిపాడు,జూలై 10 (వార్తాప్రభ) :** ఎన్ని పనులు ఉన్నా పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు సమయం కేటాయించాలని పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో జిల్లా పరిషత్ పాఠశాల నందు మెగా పేరెంట్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంత పని ఒత్తిడిలో ఉన్న పాఠశాల నుంచి వచ్చిన పిల్లలతో తల్లిదండ్రులు సమయం కేటాయించి మాట్లాడాలన్నారు. ఉపాధ్యాయులు చదువు, క్రమశిక్షణ నేర్పించిన తల్లిదండ్రులు బాధ్యతగా వాటిని అమలుపరిచేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగపరచుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. చదువు ద్వారా ఉన్నత స్థానానికి వెళ్లి ఒకరికి సహాయం చేసే స్థితిలో ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టే విద్య పథకాలను, చదువు నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవిస్తే సమాజం మిమ్మల్ని గౌరవిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనరామ కోటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు, దాత తుమ్మలపల్లి హరికృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కిషోర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంక్షోభంలోనూ సూపర్ సిక్స్ పథకాలు ఆగలేదు



**కోడూరు,జూలై 10 (వార్తాప్రభ) :** రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఆపలేదని,దివి మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కోడూరు 3వ వార్డ్ నందు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం సంవత్సర కాలంలో అందించిన సంక్షేమ పథకాల గురించి తెలిపి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూత బోయిన శ్రీనివాసరావు, కాగిత ప్రసాద్, పాశం పాండురంగారావు, పిల్లి మల్లికార్జునరావు, అప్పికట్ల రవీంద్ర,కస్టర్ ఇంచార్జ్ ఇమ్రాన్,కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, తోట సాంబయ్య,రేపల్లె ప్రతాప్,చింతల రమేష్, దానికి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్



**పెనుగంచిప్రోలు, జూలై 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల యం పి పి స్కూల్ నందు గురువారం మెగా పేరెంట్,టీ చర్స్ మీటింగ్ ప్ర ధానోపాధ్యాయులు పి. సునీల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి గురించి పేరెంట్స్ కు వివరించారు. తల్లులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులు తో తల్లులకు పాదా భివందనం చేయించారు. ఈ కార్యక్రమం లో దాతలు మాజీ ఎంపిపి, పొన్నం నరసింహారావు, యస్.యం. సి. ఛైర్మన్ వెంకటేశ్వరరావు, చల్లాల శివాజీ, పద్మాల సత్యంబాబు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**పెనుగంచిప్రోలు, జూలై 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని చెరువు కట్ట సెంటర్ లోని శ్రీ సాయి బాబా మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్వామివారి మూలవిరాట్ కు వివిధ రకాల అభిషేకాలు చేసిన అనంతరం, అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చెరువు కట్ట సాయిబాబా సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వేత్త వాసిరెడ్డి బెనార్జీ కి ఘన సత్కారం



**పెనుగంచిప్రోలు, జూలై 10 (వార్తాప్రభ) :** గురు పౌర్ణమి సందర్భంగా సనాతన ధర్మంలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుల అడ్డూరి,రాము సూచనలతో పెనుగంచిప్రోలు గ్రామంలో ఆధ్యాత్మికవేత్త అయ్యప్ప సేవా సమితి గురు స్వామి వాసిరెడ్డి బెనర్జీ ని భారతీయ జనతా పార్టీ పెనుగంచిప్రోలు మండల అధ్యక్షురాలు కల్లూరీ శ్రీ వాణి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు